VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : ఆదివారం 21.06.2026

సంపుటి : 08 సంచిక : 12 , పెజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

విలేకర్లు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో దిగ్విజయంగా ప్రచురించబడుతున్న

వెలుతురు దినపత్రికలో

పనిచేసేందుకు సామాజిక అవగాహన, ప్రజా సమస్యలపై స్పందించి, నిజాన్ని నిగ్గుతేల్చే విలేకర్లకు ఇదే మా ఆహ్వానం

విద్యార్హత : కనీస అనుభవం కలిగి, డిగ్రీ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత

అవసరమైన జిల్లాలు :

వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి - భువనగిరి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట

Email : srishanthipublication15@gmail.com

Cell : 8639840328

## మెట్రో పెండింగ్ అంశాలపై కేంద్రం జోక్యం చేసుకోవాలి: రేవంత్

2

# బీజేపీ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోంది: మహేష్ కుమార్ గౌడ్

- గాడ్సే భావజాలాన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శ
- తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని వ్యాఖ్య



**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గాంధీభవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ రఘుపతి రాఘవ రాజారాం భావజాలాన్ని మరిచిపోయి గాడ్సే భావజాలాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. దేశంలో గాడ్సే రాజ్యాన్ని స్థాపించాలనే వ్యూహంతో బీజేపీ ముందుకు సాగుతోందని, అధికారంలో శాశ్వతంగా ఉండేందుకు ప్రజాస్వామ్య వ్యవస్థలను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తోందని అన్నారు.ప్రాంతీయ పార్టీలను చీల్చడం, రాజ్యాంగ సంస్థలను తమకు అనుకూలంగా వినియోగించుకోవడం బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలనే తొలగించారని, దేశ సంపద కొద్ది మంది అనుకూల వర్గాల చేతుల్లో కేంద్రీకృతమైందని ఆరోపించారు. ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం ఉన్న వ్యక్తులు విశ్వవిద్యాలయాల్లోకి చొరబడి విద్యా వ్యవస్థను దెబ్బతీస్తున్నారని అన్నారు.చైనా సరిహద్దు అంశంపై కేంద్రం మౌనం పాటిస్తోందని, ఈ విషయాన్ని లోక్‌సభలో రాహుల్ గాంధీ ఆధారాలతో ప్రస్తావించారని చెప్పారు.

▶ మిగతా 2లో

# ఉస్మానియాకు రూ.1000 కోట్ల హామీ ఏమైంది?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- మీడియా సమావేశంలో ప్రభుత్వంపై విమర్శలు
- ఓయూ హాస్టళ్ల పరిస్థితి అత్యంత దారుణమన్న రామచందర్ రావు
- బి హాస్టల్ మూసివేత.. డి, ఈ హాస్టళ్లు ప్రమాద అంచున



2

# బంగ్లాదేశ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు భారీగా రోడ్లపైకి వచ్చిన హిందువులు

- ఢాకాలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ జై శ్రీరామ్ నినాదాలతో ఆందోళన
- శ్రీరాముడి చిత్ర అవమానంపై ఆగ్రహం 81 అడుగుల విగ్రహానికి ఆటంకం



2

# వీబీజీ రామ్‌జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి.. కేంద్రానికి మంత్రి సీతక్క నిరసన లేఖ

- పేదలు, దళితులు, ఆది గిరిజనులు, అట్టడుగు వర్గాల ప్రయోజనాలకు విఘాతం కలిగించే నిబంధనలను సవరించాలి
- ఉపాధి హక్కు, పంచాయతీల అధికారాలను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరిన మంత్రి సీతక్క



**హైదరాబాద్, వెలుతురు జూన్ 20:**

వీబీజీ రామ్‌జీ (VB GRAM G) చట్టం గ్రామీణ పేదల ఉపాధి హక్కును బలహీనపరుస్తోందని, ఈ చట్టాన్ని ఉపసంహరించుకుని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్)ను యథాతథంగా కొనసాగించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

▶ మిగతా 2లో

# సీఎం రేవంత్ సభ ఏర్పాట్లపై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష

- ఎస్జీ కళాశాల మైదానంలో ఏర్పాట్ల పరిశీలన
- కలెక్టర్, ఎస్పీతో కలిసి క్షేత్రస్థాయి సమీక్ష
- భద్రత, పార్కింగ్, రాకపోకలపై ప్రత్యేక దృష్టి
- ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు



2

తీసుకోవాలని ఆదేశం

- అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని సూచన

# మోదీ విదేశాంగ విధానాన్ని ప్రశంసించిన శశిథరూర్ కాంగ్రెస్‌లో మరోసారి చర్చ

- జీ7 సదస్సులో భారత నావికుల భద్రతపై మోదీ ప్రస్తావించారని వ్యాఖ్య
- వాణిజ్య నౌకా సిబ్బందిని లక్ష్యంగా చేసుకోవడం సరికాదన్న భారత్ వైఖరి
- కాంగ్రెస్ విమర్శల వేళ థరూర్ వ్యాఖ్యలు రాజకీయంగా ఆసక్తికరం



2

- రాహుల్ గాంధీపై భాజపా నేత ప్రదీప్ భండారీ విమర్శలు

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: సీఎం రేవంత్ రెడ్డి

- జయశంకర్ వర్ధంతి సందర్భంగా సీఎం నివాళి
- తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని వెల్లడి




**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**

తెలంగాణ జాతిపిత, స్వరాష్ట్ర స్వాప్నికుడు ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఘన నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఉచ్ఛ్వాస–నిశ్వాసలుగా భావించి జీవితాంతం ఉద్యమానికి అంకితమైన మహనీయుడిగా జయశంకర్ సార్‌ను సీఎం స్మరించారు.ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషిని తెలంగాణ సమాజం, ప్రజా ప్రభుత్వం ఎప్పటికీ గుర్తుంచుకుంటాయని పేర్కొన్నారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఆశయాల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

▶ మిగతా 4లో

# నీట్ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

- ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచన
- విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం గుర్తుచేసిన సీఎం



**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**

నీట్ (NEET) పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నిర్వహిస్తున్న ఈ కీలక పరీక్షలో ఎలాంటి ఆందోళన, ఒత్తిడికి లోనుకాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతమైన మనసుతో పరీక్ష రాయాలని విద్యార్థులకు సూచించారు.వైద్య విద్యలో ప్రవేశానికి ఎంతో కీలకమైన ఈ పరీక్ష కోసం విద్యార్థులు చాలాకాలంగా శ్రమించారని పేర్కొన్న సీఎం.. తమ కృషి, పట్టుదలపై నమ్మకం ఉంచి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నీట్ పరీక్షలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు 208 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 2.95 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు.

▶ మిగతా 4లో

## హర్మూజ్ మళ్లీ మూసివేత



2

- కాల్పుల విరమణ ఉల్లంఘనపై ఇరాన్ ఆగ్రహం
- లెబనాన్‌పై దాడులను తీవ్రంగా ఖండించిన టెహ్రాన్
- హర్మూజ్ జలసంధి మళ్లీ మూసివేస్తున్నట్లు ప్రకటన
- అమెరికా, ఇజ్రాయెల్‌పై కఠిన హెచ్చరికలు

## విద్య, సంక్షేమం, ఉపాధితో బీసీల సాధికారతే లక్ష్యం

- ఎస్సీ లో రాష్ట్ర సగటును అధిగమించిన బీసీ హాస్టల్ విద్యార్థులు
- ప్రతి హాస్టల్ విద్యా వికాసానికి కేంద్రంగా మారాలి
- విద్యార్థుల భద్రత, పోషకాహారం, నాణ్యమైన విద్యపై ప్రత్యేక దృష్టి

5




## బెంగాల్ సంకెళ్లు తెంచుకుంది: మోదీ



2

- టీఎంసీ, కాంగ్రెస్‌పై ప్రధాని తీవ్ర విమర్శలు
- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో కీలక వ్యాఖ్యలు

## కిసాన్ సమ్మాన్ నిధితో రైతుల ఆదాయం పెరిగింది

- 92 శాతం మంది రైతులు కిసాన్ సమ్మాన్ నిధిని సద్వినియోగం చేసుకుంటున్నారు
- రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే మోదీ సర్కార్ లక్ష్యం
- వ్యవసాయ బడ్జెట్ ను 5 రెట్లు పెంచిన ఘనత మోదీ సర్కార్ దే



10

# మెట్రో పెండింగ్ అంశాలపై కేంద్రం జోక్యం చేసుకోవాలి: రేవంత్

- కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి లేఖ
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ఐఆర్ఎఫ్‌సీ ఫైనాన్సింగ్‌పై చర్చించాలన్న సీఎం
- మెట్రో ఫేజ్-2కు కేంద్ర సహకారం కోరిన తెలంగాణ
- జూన్ 22, 23 తేదీల్లో ఢిల్లీలో ఉంటానన్న రేవంత్
- పెండింగ్ అంశాలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని సూచన
- హైదరాబాద్ అభివృద్ధికి మెట్రో కీలకమన్న ముఖ్యమంత్రి
- అవసరమైన పత్రాలతో సమావేశానికి సిద్ధమని వెల్లడి
- మెట్రో విస్తరణపై కేంద్రంతో చర్చలకు ఆసక్తి

**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ముఖ్యంగా ఐఆర్ఎఫ్‌సీ (ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్) ద్వారా నిధుల సమీకరణ, మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ నెల 22, 23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని, ఆ సమయంలో సమావేశం ఏర్పాటు చేస్తే మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని వివరాలు, అవసరమైన పత్రాలను సమర్పిస్తానని లేఖలో పేర్కొన్నారు.హైదరాబాద్‌తో పాటు తెలంగాణ అభివృద్ధికి మెట్రో రైలు అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టు అని సీఎం వివరించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలపై కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైల్వే మంత్రితో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయం తీసుకునేలా సహకరించాలని కిషన్‌రెడ్డిని కోరారు.మెట్రో ఫేజ్-2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సీ ద్వారా ఆర్థిక సహాయం వంటి అంశాలపై కేంద్రంతో సమన్వయం సాధించి ప్రాజెక్టును వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో సీఎం ఈ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# బీజేపీ ప్రజాస్వామ్యాన్ని...

(మొదటి పేజీ తరువాయి)




నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలపై అసత్య ప్రచారం చేస్తున్నారని, దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసిందని పేర్కొన్నారు.మీనాక్షి వ్యవహారంలో బీజేపీ దుర్మార్గంగా వ్యవహరించిందని ఆరోపించిన ఆయన, కేసు లేకుండానే నామినేషన్ తిరస్కరించిన ఎన్నికల అధికారిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జార్ఖండ్‌లో మాత్రం సరైన పత్రాలు లేకున్నా మరో అభ్యర్థికి అవకాశం కల్పించారని విమర్శించారు.దేవుడి పేరును ఉపయోగించకుండా బీజేపీ ఎన్నికల్లో గెలిచే ధైర్యం ఉందా అని ప్రశ్నించిన మహేష్ కుమార్ గౌడ్.. పవన్ కళ్యాణ్‌ను బూచిగా చూపిస్తూ తెలంగాణలో పాగా వేయాలని బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే లౌకికవాద భావాలు కలిగిన ఓటర్ల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

# ఉస్మానియాకు రూ.1000 కోట్ల హామీ ఏమైంది?

- వెంటనే పునర్నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్
- రూ.1000 కోట్ల హామీని అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**

ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రశ్నించారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హామీ ఇచ్చి చాలా కాలం గడిచినా నిధుల విడుదల, అభివృద్ధి పనుల్లో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని విమర్శించారు.రాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థగా ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో ప్రాథమిక వసతులు దారుణంగా ఉన్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా హాస్టళ్ల పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని పేర్కొన్నారు. ఇప్పటికే బి హాస్టల్‌ను మూసివేశారని, డి, ఈ హాస్టళ్లు కూడా మూసివేత అంచున ఉన్నాయని చెప్పారు.శిథిలావస్థకు చేరిన హాస్టల్ భవనాల్లో విద్యార్థులు ప్రాణాలను పణంగా పెట్టి ఉంటున్నారని రామచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పైకప్పుల నుంచి నీరు కారడం, గోడల్లో పగుళ్లు, పారిశుద్ధ్య సమస్యలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు.

# హర్మూజ్ మళ్లీ మూసివేత

- ఇది తొలి అడుగు మాత్రమేనన్న ఇరాన్
- దురాక్రమణ కొనసాగితే మరిన్ని చర్యల హెచ్చరిక

**టెహ్రాన్ వెలుతురు జూన్ 20:**

అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టినట్లు కనిపిస్తున్న వేళ ఇరాన్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని మరోసారి మూసివేస్తున్నట్లు ప్రకటించింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ నిరంతరం వైమానిక దాడులు కొనసాగిస్తుండటంతో పాటు, అమెరికా-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.ఇది తమ ప్రతిస్పందనలో మొదటి అడుగు మాత్రమేనని, ఇజ్రాయెల్ దాడులు కొనసాగితే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ సంయుక్త సైనిక విభాగ కేంద్రమైన ఖతమ్-అల్ అన్బియా సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్ ప్రకటన విడుదల చేసినట్లు ఆ దేశ అధికారిక మీడియా తెలిపింది.హర్మూజ్ జలసంధి ప్రపంచ ఇంధన సరఫరాలో అత్యంత కీలక మార్గంగా పరిగణించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా సముద్ర మార్గంలో రవాణా అయ్యే ముడి చమురులో గణనీయమైన భాగం ఈ జలసంధి గుండా వెళ్తుంది. దీంతో ఇరాన్ తీసుకున్న తాజా నిర్ణయం అంతర్జాతీయ చమురు మార్కెట్లపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులను వెంటనే నిలిపివేయాలని ఇరాన్ డిమాండ్ చేసింది. ప్రాంతీయ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేసింది. దురాక్రమణ కొనసాగితే సైనిక, వ్యూహాత్మక పరంగా మరిన్ని చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించింది.ఇరాన్ తాజా నిర్ణయంతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలపై అమెరికా, ఇజ్రాయెల్ ఎలా స్పందిస్తాయన్నది ఇప్పుడు అంతర్జాతీయంగా ఆసక్తికరంగా మారింది.

**ఖతమ్-అల్ అన్బియా కేంద్రం అధికారిక ప్రకటన**

**ప్రపంచ చమురు రవాణాపై ప్రభావం ఆందోళన**

**పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు**

**అంతర్జాతీయంగా ఆసక్తికరంగా మారిన పరిణామాలు**

# బంగ్లాదేశ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు భారీగా రోడ్లపైకి వచ్చిన హిందువులు

- అతివాదుల బెదిరింపులతో వాయిదా
- వేలాదిగా తరలివచ్చిన హిందూ సంఘాలు
- ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు
- 72 గంటల్లో నిందితుల అరెస్ట్ డిమాండ్
- రంగ్‌పూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు
- ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిక

**బంగ్లాదేశ్ వెలుతురు జూన్ 20:**

బంగ్లాదేశ్‌లో మరోసారి మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగాయి. శ్రీరాముడి చిత్రాన్ని అవమానించారనే ఆరోపణలతో హిందూ సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగాయి. రాజధాని ఢాకాలో వేలాది మంది హిందువులు కాగడాలు, కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహిస్తూ జై శ్రీరామ్ నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో కూడా ఆందోళనలు కొనసాగుతున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.ఉత్తర గాయిబంద జిల్లాలోని శ్రీశ్రీ రాధాగోవింద దేవాలయ కమిటీ 81 అడుగుల ఎత్తైన శ్రీరాముడి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేపట్టింది. అయితే ఈ కార్యక్రమానికి అతివాద సంస్థల నుంచి బెదిరింపులు రావడంతో విగ్రహ ప్రతిష్ఠాపనను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఇదే సమయంలో శ్రీరాముడి చిత్రంపై చెప్పు ఉంచి అవమానించారనే ఆరోపణలు వెలువడటంతో హిందూ వర్గాల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.ఈ ఘటనకు నిరసనగా శుక్రవారం ఢాకాలోని షహబాగ్ కూడలి వద్ద హిందూ మహాజ్యోత్ సంస్థ పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో ప్రజలు, వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు చేరుకున్నారు. అక్కడి నుంచి నేషనల్ ప్రెస్ క్లబ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. చేతుల్లో కాగడాలు, కొవ్వొత్తులు పట్టుకుని జై శ్రీరామ్ నినాదాలతో ముందుకు సాగారు. అనంతరం ప్రెస్‌క్లబ్ ఎదుట మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు.మరోవైపు ఢాకా రిపోర్టర్స్ యూనిటీ భవనం ఎదుట కూడా పలువురు హిందూ సంఘాల ప్రతినిధులు ఆందోళన చేపట్టారు. మైనారిటీలపై జరుగుతున్న దాడులు, మతవిశ్వాసాల అవమానంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.రంగ్‌పూర్‌లో నిరసన ప్రదర్శన చేపట్టిన వారిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులకు, నిరసనకారులకు మధ్య తోపులాట జరిగినట్లు స్థానిక మీడియా తెలిపింది. దీంతో కొంతసేపు పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.మైనారిటీలపై వరుసగా దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని నిరసనకారులు ఆరోపించారు. తమ మత విశ్వాసాలను అవమానించిన వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటన వెనుక ఉన్న వారిని 72 గంటల్లోగా అరెస్టు చేయాలని ప్రభుత్వానికి అల్టిమేటమ్ జారీ చేశారు.డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హిందువుల మతపరమైన హక్కులు, భద్రతకు ప్రభుత్వం పూర్తి హామీ ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఈ ఘటన బంగ్లాదేశ్‌లో మరోసారి మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసింది.

# మోదీ విదేశాంగ విధానాన్ని ప్రశంసించిన శశిథరూర్ కాంగ్రెస్‌లో మరోసారి చర్చ

- జాతీయ ప్రయోజనాల విషయంలో మోదీ ముందుంటారని ప్రశంస

**ఢిల్లీ వెలుతురు జూన్ 20:**

కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ ప్రధాని నరేంద్ర మోదీ విదేశాంగ విధానాన్ని ప్రశంసించారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో భారత నావికుల భద్రత అంశాన్ని జీ7 సదస్సులో ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. యుద్ధ సమయంలో వాణిజ్య నౌకల్లో పనిచేస్తున్న సిబ్బందిని లక్ష్యంగా చేసుకోవడం సరైన చర్య కాదన్న భారత వైఖరిని ప్రధాని స్పష్టంగా వివరించారని పేర్కొన్నారు.ఇటీవల ఒమన్ తీరంలో వాణిజ్య నౌకపై అమెరికా జరిపిన దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై జీ7 సదస్సులో ప్రధాని మోదీ బహిరంగంగా స్పందించలేదంటూ కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేసింది. భారతీయుల భద్రతకు సంబంధించిన అంశాన్ని అంతర్జాతీయ వేదికపై బలంగా ప్రస్తావించడంలో ప్రధాని విఫలమయ్యారని ఆరోపించింది. ఈ తరుణంలోనే శశిథరూర్ చేసిన ప్రశంసలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.థరూర్ వ్యాఖ్యలపై భాజపా అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ స్పందించారు. ప్రధాని మోదీ విదేశాంగ విధానాన్ని కాంగ్రెస్ నేతలే ప్రశంసిస్తున్నారని పేర్కొన్నారు. జాతీయ ప్రయోజనాలను కాపాడడంలో ప్రధాని మోదీకి ప్రాధాన్యం ఉంటే, దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా మాట్లాడటంలో రాహుల్ గాంధీ ముందుంటారని విమర్శించారు. రాహుల్ గాంధీకి సొంత పార్టీలోనే పూర్తి మద్దతు లేదని ఎద్దేవా చేస్తూ, ఆయన పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి వ్యాఖ్యలు రావడం రాజకీయంగా ఆసక్తికర పరిణామమని అన్నారు.

# సీఎం రేవంత్ సభ ఏర్పాట్లపై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష

**నల్లగొండ వెలుతురు జూన్ 20:**



నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో త్వరలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి సభా ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సభా వేదిక, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, సభ విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# వీబీజీ రామ్‌జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి..


(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి సీతక్క మూడు వేర్వేరు లేఖలు రాసి తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలు, సూచనలను తెలియజేశారు.వీబీజీ రామ్‌జీ చట్టం అమలుకు సంబంధించి కేంద్రం రూపొందించిన నిబంధనల్లో అనేక అంశాలు పేదలు, దళితులు, ఆదివాసీ గిరిజనులు, భూమిలేని గ్రామీణ కుటుంబాల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ముఖ్యంగా నిధుల కేటాయింపును రాష్ట్ర స్థాయిలో నిర్ణయించడం వల్ల గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్న వాస్తవ ఉపాధి అవసరాలు విస్మరణకు గురవుతున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, ములుగు, నాగర్‌కర్నూల్ వంటి వెనుకబడిన జిల్లాల్లో అధిక ఉపాధి అవసరాలు ఉన్నప్పటికీ రాష్ట్రాన్ని ఒకే యూనిట్‌గా పరిగణించడం వల్ల ఆ ప్రాంతాలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీల్లో గత ఐదేళ్లలో నమోదైన వాస్తవ పనిదినాల ఆధారంగా నిధుల కేటాయింపుకు 80 శాతం ప్రాధాన్యం ఇవ్వాలని, ఆర్థిక సంఘం ప్రమాణాలకు 20 శాతం మాత్రమే వెయిటేజీ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. అలాగే నిధుల పంపిణీ, పనితీరు ప్రమాణాల విషయంలో కేంద్రానికి అపరిమిత అధికారాలు ఇవ్వడం చట్టం ఉద్దేశానికి విరుద్ధమని, రాష్ట్రాలతో సంప్రదింపుల అనంతరమే నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది.ఇందిరమ్మ ఇండ్ల వంటి రాష్ట్ర గృహ నిర్మాణ పథకాలను వీబీజీ రామ్‌జీ పరిధిలో చేర్చాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో గృహ నిర్మాణ లబ్ధిదారులకు 90 రోజుల ఉపాధి లభించేదని, కొత్త చట్టంలో ఆ అవకాశం తొలగిపోవడం వల్ల పేద కుటుంబాలు నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా వ్యవసాయానికి అనుసంధానంగా, వ్యక్తిగత భూ అభివృద్ధి పనులు, చిన్న రైతులు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉపయోగపడే జీవనోపాధి పనులను కూడా అనుమతించాలని కోరారు. వరదల వల్ల దెబ్బతిన్న భూముల పునరుద్ధరణ, కూరగాయల పందిళ్లు, పశుగ్రాస అభివృద్ధి, వెదురు తోటలు, న్యూట్రి గార్డెన్లు, వాతావరణ మార్పులను తట్టుకునే జీవనోపాధి పనులను అనుమతించాల్సిన అవసరం ఉందని వివరించారు.వీబీజీ రామ్‌జీ చట్టంలో ప్రతిపాదించిన 60 రోజుల తప్పనిసరి ఉపాధి విరామాన్ని కూడా మంత్రి సీతక్క తీవ్రంగా వ్యతిరేకించారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాలు, నీటి ఎద్దడి ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు ఉపాధి ప్రధాన జీవనాధారమని, అలాంటి ప్రాంతాల్లో 60 రోజులపాటు పనులు నిలిపివేయడం గ్రామీణ పేదల ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. తెలంగాణలో పంటల వైవిధ్యీకరణ, ఏడాది పొడవునా సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో వ్యవసాయ అనుబంధ పనులకు నిరంతరంగా ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.అడవులు, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు వర్షాకాలంలోనే చేపట్టాల్సి ఉంటుందని, ఈ సమయంలో ఉపాధి నిషేధం విధించడం వల్ల వాటి అమలు దెబ్బతింటుందని సీతక్క పేర్కొన్నారు. అందువల్ల ఆదివాసీ, నీటి ఎద్దడి మండలాలు, మొక్కల పెంపకం కార్యక్రమాలు, గృహ నిర్మాణ పనులకు 60 రోజుల ఉపాధి విరామం నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడటం, గ్రామ పంచాయతీల అధికారాలను బలోపేతం చేయడం, దళితులు, గిరిజనులు, భూమిలేని కుటుంబాల జీవనోపాధిని రక్షించడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఈ సూచనలు చేసిందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వీటిని సానుకూలంగా పరిశీలించి చట్టం, నిబంధనల్లో తగిన మార్పులు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# బెంగాల్ సంకెళ్లు తెంచుకుంది: మోదీ

- గత ప్రభుత్వాలు బెంగాల్‌ను వెనక్కి నెట్టాయని ఆరోపణ
- రాష్ట్ర ప్రజలు టీఎంసీ, కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారన్న ప్రధాని
- సువేందు అధికారి ప్రభుత్వాన్ని ప్రశంసించిన మోదీ
- సరిహద్దు కంచెకు టీఎంసీ భూమి ఇవ్వలేదని విమర్శ
- చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించారంటూ మమతపై ఆరోపణ
- ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని వ్యాఖ్య
- సరిహద్దు భద్రతకు బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం

**పశ్చిమ బెంగాల్ వెలుతురు జూన్ 20:**



తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వాల పాలనలో సంకెళ్లలో బందీగా ఉన్న బెంగాల్ ఇప్పుడు విముక్తి పొందిందని ఆయన వ్యాఖ్యానించారు. బెంగాల్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాట్లాడిన ప్రధాని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి సువేందు అధికారి నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.గతంలో రక్తపాతం, హింసను ఎదుర్కొన్నప్పటికీ బెంగాల్ తన అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కోల్పోలేదని మోదీ పేర్కొన్నారు. దేశ విభజన సమయంలో బెంగాల్‌ను భారత్ నుంచి విడదీయడానికి కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించిన కాంగ్రెస్, టీఎంసీకి ప్రజలు ఎన్నికల ద్వారా తగిన గుణపాఠం చెప్పారని, ఒక్క ఎన్నికల తీర్పుతో రాష్ట్రంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు.భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి కంచె నిర్మాణానికి టీఎంసీ ప్రభుత్వం భూమిని కేటాయించలేదని ప్రధాని ఆరోపించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులను రాష్ట్రంలోకి అనుమతించారని మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సమస్యకు పరిష్కారంగా అధికారంలోకి వచ్చిన వెంటనే సరిహద్దు కంచె నిర్మాణానికి అవసరమైన భూమిని బీజేపీ ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.

# సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం, పారదర్శకతతో మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల ప్రస్థానం: డా. కె.లక్ష్మణ్

- **తెలంగాణలో జాతీయ రహదారులు, రైల్వేలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం: డా. కె.లక్ష్మణ్**

**హైదరాబాద్, వెలుతురు జూన్ 20, 2026:**

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో గత పన్నెండు సంవత్సరాల కాలంలో దేశం సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మహిళా సాధికారతలో చరిత్రాత్మక పురోగతిని సాధించిందని రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ పేర్కొన్నారు. శనివారం కవాడిగూడలో పత్రికా సమాచార కార్యాలయం(పీఐబీ), హైదరాబాద్ నిర్వహించిన 'వార్త' మీడియా ఇంటరాక్షన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పీఎం స్వనిధి, పీఎం ముద్రా యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జనధన్ యోజన వంటి పథకాలు దేశంలోని పేదలు, మహిళలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచాయని అన్నారు.

ఉజ్వల పథకం ద్వారా 11 కోట్లకు పైగా మహిళలు ప్రయోజనం పొందారని, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా కోట్లాది కుటుంబాలకు మరుగుదొడ్లు అందుబాటులోకి రావడంతో మహిళల ఆత్మగౌరవం, భద్రత మరింత పెరిగిందని తెలిపారు. 81 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భద్రత కల్పించడం వంటి కార్యక్రమాలు ప్రపంచంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమాలని పేర్కొన్నారు. జన్ ధన్–ఆధార్–మొబైల్(జామ్) త్రివేణి ఆధారంగా సాంకేతికతను వినియోగించి ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా మధ్యవర్తుల ప్రమేయాన్ని తొలగించి, పారదర్శకతను పెంపొందించారని తెలిపారు. లక్ష్యబద్ధమైన సంక్షేమ కార్యక్రమాల ఫలితంగా గత దశాబ్దంలో సుమారు 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో అనేక దశాబ్దాల కాలంలో సుమారు 5 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు అభివృద్ధి కాగా, గత 12 ఏళ్లలోనే మరో 5 వేల కిలోమీటర్లను రూ.1.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడితో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రైల్వే రంగంలో తెలంగాణకు కేంద్రం విశేష ప్రాధాన్యం కల్పించిందని, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణం, చర్లపల్లి టెర్మినల్ నిర్మాణం, కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్ ఏర్పాటు, మెదక్, సిద్దిపేట, కొమురవెల్లి ప్రాంతాలకు రైల్వే అనుసంధాన విస్తరణ వంటి కీలక ప్రాజెక్టులను ఆయన ప్రస్తావించారు.తెలంగాణకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, హైదరాబాద్‌ను బెంగళూరు, చెన్నై, పుణే నగరాలతో అనుసంధానించే హైస్పీడ్ రైలు కారిడార్లను తాజాగా బడ్జెట్‌లో ప్రకటించారని గుర్తు చేశారు. మామునూర్, ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధితో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే అనేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్రం సహకరిస్తోందని పేర్కొన్నారు."సబ్‌కా సాథ్ – సబ్‌కా వికాస్ – సబ్‌కా విశ్వాస్ – సబ్‌కా ప్రయాస్" అనే మంత్రంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు



సాగుతోందని, సమగ్రాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, సంక్షేమ పాలన ద్వారా వికసిత భారత్ లక్ష్య సాధన దిశగా దేశం వేగంగా పయనిస్తోందని డా. లక్ష్మణ్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన సీనియర్ జర్నలిస్టు శ్రీ కస్తూరి రాకా సుధాకర్ రావు.. సమర్థవంతమైన సమాచార ప్రసారం, ప్రజలతో ప్రత్యక్ష అనుసంధానం మంచి పాలనకు కీలకమని పేర్కొన్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ ప్రభుత్వాలపై విశ్వాసాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. నరేంద్రమోదీ.ఇన్, మైగవ్ పోర్టల్, సామాజిక మాధ్యమాలు, 'మన్ కీ బాత్' వంటి వేదికలు ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు నేరుగా చేరవేయడంతో పాటు ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే అవకాశాన్ని కల్పించాయని తెలిపారు.విద్య, పరీక్షల సన్నద్ధత, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై యువతతో నిరంతర అనుసంధానం అవసరమని, ఈ దిశగా ప్రధాని మోదీ పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని చేపడుతున్నారని, ఎగ్జామ్ వారియర్స్ పుస్తకం రాశారని గుర్తు చేశారు. ఇవి యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు భారతీయ సంస్కృతి, విలువల పట్ల అవగాహనను బలోపేతం చేస్తున్నాయని చెప్పారు. డిజిటల్ వేదికలు ప్రజాభిప్రాయ నిర్మాణం, విజ్ఞాన విస్తరణ, సాంస్కృతిక చైతన్యంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. స్థానిక భాషల పరిరక్షణ, స్థానిక కథనాల ప్రాచుర్యం సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ఇవి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. అదే సమయంలో తప్పుడు సమాచార వ్యాప్తి, ప్రజాభిప్రాయాలపై దుష్ప్రభావం చూపే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు.పీఐబీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ తన ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ.. వార్త పేరుతో పీఐబీ కార్యశాలలు నిర్వహిస్తోందని అన్నారు. విలేకరులకు, ముఖ్యంగా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల వారికి అవగాహన, వృత్తిపరమైన నైపుణ్యాల పెంపు, సామర్థ్యాభివృద్ధికి ఈ కార్యశాల ఉపయోగపడుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, పథకాలు, వాటి ప్రభావంపై అర్థవంతమైన చర్చలకు ఇది దోహదపడుతోందని పేర్కొన్నారు. పత్రికా సమాచార కార్యాలయం దేశవ్యాప్తంగా జర్నలిస్టులతో అనుసంధానం కోసం 'వార్తాలాప్', 'వార్త' వంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోందని ఆమె తెలిపారు. గత పన్నెండు సంవత్సరాలలో దేశం సాధించిన అభివృద్ధి, విజయాలు, వాటి ప్రభావంపై ఈ కార్యక్రమాల్లో విస్తృత చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులు చురుకుగా పాల్గొని ప్రజలకు కచ్చితమైన, విశ్వసనీయమైన సమాచారాన్ని చేరవేయడంలో తమ వంతు పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు.

# చిన్నారులు, మహిళల సంక్షేమానికి అమలవుతున్న పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి: మంత్రి సీతక్క






- **బాల్య వివాహాలు, చిన్నారులపై వేధింపులు లేని తెలంగాణ లక్ష్యంగా పనిచేయాలి**
- **జిల్లా అధికారులకు మంత్రి సీతక్క దిశానిర్దేశం**

**హైదరాబాద్, వెలుతురు జూన్ 20:**

చిన్నారులు, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వాలంటే అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క సూచించారు. బాల్య వివాహలు, చిన్నారులపై వేధింపులు, దాడులు లేని రాష్ట్రంగా తెలంగాణను మార్చే లక్ష్యంతో పనిచేయాలన్నారు. యూసుఫ్‌గూడలోని జాతీయ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల సంస్థ (NIMSME)లో మిషన్ వాత్సల్య, సాక్ష్యం అంగన్వాడి, మిషన్ శక్తి పథకాల అమలు పురోగతిపై నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, బి. అపర్ణ, మర్రిపల్లి చందన, గోగుల సరిత, ప్రేమలతా అగర్వాల్, బి. వచన్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, జాయింట్ డైరెక్టర్ మోతి, జిల్లా మహిళా సంక్షేమ అధికారులు, జిల్లా బాలల సంరక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, చిన్నారుల రక్షణ, సంరక్షణ, వారి హక్కుల పరిరక్షణ కోసం అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకం అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పిల్లలు, అనాథలు, నిరాశ్రయ చిన్నారులకు భద్రత కల్పించడంతో పాటు వారి భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఈ పథకం పనిచేస్తోందన్నారు. చిన్నారులపై వేధింపులు, దాడులు లేదా ఇతర దుర్ఘటనలు చోటుచేసుకున్నప్పుడు అధికారులు వెంటనే స్పందించాలని, ఘటన జరిగిన వెంటనే పైస్థాయి అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. బాధిత చిన్నారులు తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉంటారని, వారితో సున్నితంగా వ్యవహరిస్తూ అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని సూచించారు.అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా సాక్ష్యం అంగన్వాడి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు సమగ్రంగా అందించడంతో పాటు గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణకు కూడా ఈ కార్యక్రమం దోహదపడుతోందన్నారు. భవిష్యత్ తరాల అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు పునాదులుగా నిలుస్తాయని, అందువల్ల వాటి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు.మహిళల భద్రత, రక్షణ, సాధికారత కోసం అమలు చేస్తున్న మిషన్ శక్తి కార్యక్రమాన్ని కూడా అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సూచించారు. మహిళలు హింస, వివక్ష, వేధింపులకు గురికాకుండా రక్షణ కల్పించడంతో పాటు ఆర్థికంగా, సామాజికంగా వారిని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. మహిళా సంక్షేమం, చిన్నారుల సంక్షేమం పరస్పర సంబంధం కలిగిన అంశాలని, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.బాల్య వివాహాల నిర్మూలనలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి సీతక్క ప్రశంసించారు. బాల్య వివాహ రహిత జిల్లాగా పెద్దపల్లి సాధించిన విజయాన్ని ఆదర్శంగా తీసుకుని తెలంగాణను "జీరో చైల్డ్ మ్యారేజెస్" రాష్ట్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అలాగే చిన్నారులపై వేధింపులు, దాడులు లేని రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు జిల్లా మహిళా సంక్షేమ అధికారులు, జిల్లా బాలల సంరక్షణ అధికారులు, సెర్ప్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు."చిన్నారుల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా పనిచేయండి. క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ మహిళలు, చిన్నారుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలి" అని మంత్రి సీతక్క అధికారులకు పిలుపునిచ్చారు.

# ఓట్లను కాపాడుకోకపోతే రాజకీయ భవిష్యత్తు లేదు: మంత్రి తుమ్మల

- **ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి**
- **ఖమ్మంలో ఓట్లపై ఆందోళన**
- **లక్షన్నర ఓట్లు కోల్పోయే ప్రమాదం**
- **ప్రతి ఓటును కాపాడుకోవాలి**
- **55 శాతం ఓట్లపై ప్రభావం**
- **అప్రమత్తం కాకపోతే భారీ నష్టం**
- **అధికారులతో సమన్వయం అవసరం**
- **కార్యకర్తలకు తుమ్మల కీలక సూచనలు**



**ఖమ్మం వెలుతురు జూన్ 20:**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా లేకపోతే భవిష్యత్తులో తీవ్ర రాజకీయ పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. ప్రతి ఓటును కాపాడుకోవడం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత అని స్పష్టం చేశారు. ఓట్లను నిర్లక్ష్యం చేస్తే రాజకీయ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు.శనివారం ఖమ్మంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై ముఖ్య కార్యకర్తలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించి పార్టీ నాయకులకు పలు కీలక సూచనలు చేశారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి బూత్ స్థాయిలో ఓటర్ల వివరాలను పరిశీలించాలని సూచించారు.ఖమ్మం నియోజకవర్గంలో మొత్తం 3,02,800 మంది ఓటర్లు ఉండగా, అందులో సగం ఓట్లు కూడా ఇప్పటివరకు మ్యాపింగ్ కాలేదని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో లక్షన్నర మందికి పైగా ఓట్లు ప్రభావితమయ్యే ప్రమాదం కనిపిస్తోందని చెప్పారు. ఇప్పటికైనా ప్రతి కార్యకర్త అప్రమత్తమై ఒక్క ఓటు కూడా కోల్పోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్ల తేడాతోనే విజయం సాధించామని గుర్తు చేసిన తుమ్మల, ఓటర్ల జాబితాలో చిన్న మార్పులు కూడా ఎన్నికల ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో 55 శాతానికి పైగా ఓట్లు ప్రభావితమయ్యే పరిస్థితి కనిపిస్తోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని తేలికగా తీసుకుంటే పార్టీకి తీవ్ర నష్టం తప్పదని హెచ్చరించారు.రాజకీయాల్లో కొనసాగాలనుకునే ప్రతి ఒక్కరికీ ఓటర్ల జాబితా అత్యంత కీలకమని మంత్రి అన్నారు. ఓట్లను కాపాడుకోవడంలో విఫలమైతే భవిష్యత్తులో రాజకీయంగా నిలదొక్కుకోవడం కష్టమవుతుందని వ్యాఖ్యానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌కు ఎదురైన రాజకీయ పరిస్థితులను గుర్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితా ఎంత కీలక పాత్ర పోషిస్తుందో ప్రతి నాయకుడు అర్థం చేసుకోవాలన్నారు. రాజకీయాల్లో ఉన్నవారికి ఇది జీవన్మరణ సమస్యతో సమానమని వ్యాఖ్యానించారు.ఓట్ల తొలగింపుపై వివిధ రాజకీయ పార్టీలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయని తుమ్మల అన్నారు. బీజేపీ కావాలనే ఓట్లను తొలగిస్తోందని ఒకవైపు, మరో పార్టీ మరో విధంగా వ్యవహరిస్తోందని మరోవైపు ప్రచారాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అయితే అలాంటి ప్రచారాలపై కాకుండా వాస్తవ పరిస్థితులపై దృష్టి సారించి ఓటర్ల హక్కులను కాపాడుకోవడమే ముఖ్యమని చెప్పారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో అధికారులతో సమన్వయం ఎంతో అవసరమని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రతి ఓటరు వివరాలను సరిచూసుకుని, అర్హులైన వారందరి పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా కృషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.ఓటు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటును పరిరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.

# దసరా నాటికి కరీంనగర్ వరంగల్ హైవే పనులు పూర్తి

- **ఆ వెంటనే కరీంనగర్ జగిత్యాల హైవే పనులను ప్రారంభిస్తాం**
- **మోదీ పాలనలో రోడ్ల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత**
- **కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**
- **అధికారులతో కలిసి కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి**
- **90 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించిన అధికారులు**

**కరీంనగర్ వెలుతురు జూన్ 20:**

ఈ ఏడాది విజయ దశమి నాటికి కరీంనగర్ –వరంగల్ జాతీయ రహదారి పనుల నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. కరీంనగర్ –వరంగల్ హైవే విస్తరణ పనులు పూర్తయ్యిన వెంటనే కరీంనగర్ – జగిత్యాల హైవే విస్తరణ పనులను ప్రారంభి





స్తామని తెలిపారు. ఇప్పటికే ఈ హైవే విస్తరణకు సంబంధించి టెండర్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. శనివారం రోజున సాయంత్రం జమ్మికుంట నుండి తిరిగివస్తూ కందుగుల చౌరస్తా వద్ద కరీంనగర్ – వరంగల్ హైవే జాతీయ రహదారి పనులను పరిశీలించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, బీజేపీ స్థానిక నేతలు సైతం కేంద్ర మంత్రి వెంట ఉన్నారు. కేంద్ర మంత్రి రోడ్డు విస్తరణ పనుల పరిశీలనకు వస్తున్నారని సమాచారం అందుకున్న ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, ఉన్నతాధికారులు కందుగల వచ్చారు. కేంద్ర మంత్రిని కలిసి జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిని వివరించారు. కొత్తగట్టు, బొమ్మకల్, గట్టు దుద్దెనపల్లి వంటి చోట్ల కొన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయని, అవి మినహా 90 శాతం పనులు పూర్తయ్యాయని వివరించారు. మరో మూడు నెలల్లో విస్తరణ పనులను పూర్తి చేస్తామన్నారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణంతోపాటు గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలోనూ రోడ్ల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. రోడ్లు బాగుంటేనే రవాణా సౌకర్యాలు మెరుగుపడి గ్రామాలు, పట్టణాలు, మండలాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అందులో భాగంగా ఏటా రహదారుల నిర్మాణానికి రూ.3 లక్షల కోట్లను మోదీ ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అక్కడక్కడ కొన్ని న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పటికీ వాటిని అధిగమించి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ హైవే పనులు పూర్తయ్యిన వెంటనే కరీంనగర్ –జగిత్యాల రోడ్డ విస్తరణ పనులను ప్రారంభిస్తామన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య: ఎంఈఓ నాగ్యా నాయక్

**చౌడూరు, వెలుతురు జూన్ 20:**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) నాగ్య నాయక్ అన్నారు. మండల పరిధిలోని చౌడూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామ సర్పంచ్ కోట సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దల సమక్షంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయాన్ని ఎంఈఓ అభినందించారు.ఈ సందర్భంగా నాగ్య నాయక్ మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణం ఉండగా, ఇరుకైన గదుల్లో నడిచే ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని, పూర్వ ప్రాథమిక పాఠశాల మంజూరుకు కూడా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామ సర్పంచ్ కోట సునీత మాట్లాడుతూ, గ్రామంలోని విద్యార్థులందరినీ



ప్రభుత్వ పాఠశాలకే పంపేలా గ్రామస్థులు తీర్మానం చేశారని తెలిపారు. ఈ తీర్మానాన్ని పాటించని వారిపై ప్రభుత్వ పథకాల అమలులో చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరిస్తూ, అందరూ తీర్మానాన్ని గౌరవించాలని కోరారు.ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 14 మంది విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడిన అధికారులు, వారిలో ఏడుగురు విద్యార్థులను వెంటనే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించగలిగారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమల్లిక, గ్రామ కార్యదర్శి మాధవి, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు షబ్బీర్ అలీ, కోట ఆంజనేయులు, అమ్రేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మ్-డి పట్టభద్రులకు న్యాయం ఎప్పుడు?

ఒక దేశం తన యువతను ఎలా చూస్తుందో, వారి విద్యను ఎంత గౌరవిస్తుందో, వారు సంపాదించిన అర్హతలకు ఎంత విలువ ఇస్తుందో బట్టి ఆ దేశ భవిష్యత్తు నిర్ణయించబడుతుంది. విద్య అనేది కేవలం ఒక డిగ్రీ పొందే ప్రక్రియ కాదు. అది వ్యక్తిగత ఆశయాలు, కుటుంబాల త్యాగాలు, సమాజం పెట్టుబడి, ప్రభుత్వ హామీ అన్నింటి కలయిక. ఒక ప్రభుత్వం కొత్త విద్యా కోర్సును ప్రవేశపెట్టినప్పుడు అది కేవలం ఒక అకడమిక్ కార్యక్రమాన్ని ప్రారంభించడం మాత్రమే కాదు,ఆ కోర్సు దేశానికి అవసరమని, ఆ రంగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు అవసరమని, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు ఉంటాయని వేలాది మంది యువతకు ఒక విశ్వాసాన్ని కల్పించడం కూడా. ఆ విశ్వాసమే విద్యార్థులను ఆ కోర్సులో చేరేలా చేస్తుంది. ఆ విశ్వాసమే తల్లిదండ్రులను అప్పులు చేయించి, భూములు అమ్మించి, జీవిత పొదుపులను ఖర్చు చేయించే స్థాయికి తీసుకెళ్తుంది. అయితే విద్యార్థులు తమ జీవితంలోని కీలకమైన సంవత్సరాలను వెచ్చించి అర్హతలు సాధించిన తరువాత వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైతే అది కేవలం పరిపాలనా వైఫల్యం కాదు, ఒక తరం యువత కలలను విచ్ఛిన్నం చేసినట్లే.

నేడు ఫార్మ్–డి పట్టభద్రుల పరిస్థితి చూస్తే ఈ వాస్తవం మరింత స్పష్టంగా అర్థమవుతుంది. భారత ఆరోగ్య వ్యవస్థను ప్రపంచ ప్రమాణాలకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో 2008లో ప్రవేశపెట్టబడిన డాక్టర్ ఆఫ్ ఫార్మసీ (Pharm–D) కోర్సు దేశంలో క్లినికల్ ఫార్మసీ సేవలను బలోపేతం చేయడానికి ఒక కీలకమైన అడుగుగా భావించబడింది. వైద్య సేవల్లో ఔషధాల సురక్షిత వినియోగం, రోగి సంరక్షణలో నాణ్యత పెంపు, ఔషధ దుష్ప్రభావాల నియంత్రణ, మెడికేషన్ మేనేజ్‌మెంట్, ఫార్మకోవిజిలెన్స్ వంటి అంశాల్లో ప్రత్యేక నైపుణ్యం కలిగిన నిపుణులను తయారు చేయాలనే దూరదృష్టితో ఈ కోర్సు రూపుదిద్దుకుంది. ఆరు సంవత్సరాలపాటు కొనసాగే ఈ డాక్టరల్ ప్రోగ్రామ్‌లో విద్యార్థులు క్లినికల్ ఫార్మకాలజీ, ఫార్మకోథెరప్యూటిక్స్, పాథోఫిజియాలజీ, హాస్పిటల్ ఫార్మసీ, పేషెంట్ కౌన్సెలింగ్, డ్రగ్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ వంటి అంశాల్లో లోతైన శిక్షణ పొందుతారు. తరగతి గదుల్లో నేర్చుకునే సిద్ధాంత జ్ఞానంతో పాటు బోధనా ఆసుపత్రుల్లో ప్రత్యక్ష క్లినికల్ అనుభవాన్ని కూడా సంపాదిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ అర్హత ద్వారా తయారయ్యే నిపుణులు వైద్యులను భర్తీ చేయడానికి కాదు, వైద్య బృందంలో ఔషధ నిపుణులుగా, రోగి భద్రతకు అదనపు రక్షణగా నిలవడానికి సిద్ధమవుతారు.

అయితే ఈ కోర్సు ప్రారంభమైన దాదాపు రెండు దశాబ్దాల తరువాత కూడా ఫార్మ్–డి పట్టభద్రులు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితి తీవ్ర నిరాశను కలిగిస్తోంది. దేశానికి అవసరమని భావించి ప్రవేశపెట్టిన కోర్సు చదివిన వేలాది మంది యువత నేడు సరైన ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. కోర్సు కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం కొత్త బ్యాచ్‌లు బయటకు వస్తున్నాయి. కళాశాలలు విద్యార్థులను చేర్చుకుంటున్నాయి. కుటుంబాలు భారీ వ్యయంతో తమ పిల్లలను చదివిస్తున్నాయి. కానీ ఈ విద్యకు తగిన ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థ మాత్రం ఇప్పటికీ స్పష్టంగా రూపుదిద్దుకోలేదు. ఈ పరిస్థితి కేవలం ఉద్యోగాల కొరత అనే సాధారణ సమస్య కాదు, విద్యా విధానం మరియు ఉపాధి విధానం మధ్య ఏర్పడిన తీవ్రమైన అంతరానికి ప్రతీక.

ఇక్కడ ఒక ప్రాథమిక ప్రశ్న ఎదురవుతుంది. ఒక కోర్సు దేశానికి అవసరం లేకపోతే ప్రభుత్వం దానిని ఎందుకు ప్రవేశపెట్టింది? అవసరం ఉంటే ఆ కోర్సు చదివిన వారికి తగిన ఉద్యోగ అవకాశాలు ఎందుకు సృష్టించలేదు? ఈ రెండు ప్రశ్నలలో ఏదో ఒకదానికి స్పష్టమైన సమాధానం తప్పనిసరిగా ఉండాలి. కానీ ఇన్నేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్పష్టమైన విధాన ప్రకటన కనిపించలేదు. ఈ నిశ్శబ్దమే వేలాది మంది యువతలో నిరాశను మరింత పెంచుతోంది.

ఈ కోర్సులో చేరే విద్యార్థుల సామాజిక నేపథ్యాన్ని పరిశీలిస్తే సమస్య యొక్క తీవ్రత మరింత స్పష్టమవుతుంది. ఫార్మ్–డి చదివే వారిలో అధిక శాతం మంది పేద, దిగువ మధ్యతరగతి మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే. ఆరోగ్యరంగంలో సేవ చేయాలనే ఆకాంక్షతో, "డాక్టర్" అనే వృత్తిపరమైన గుర్తింపుతో, స్థిరమైన భవిష్యత్తు ఉంటుందనే ఆశతో వారు ఈ కోర్సును ఎంచుకుంటారు. చాలామంది కుటుంబాలు అప్పులు చేస్తాయి. కొందరు భూములు విక్రయిస్తారు. మరికొందరు జీవిత పొదుపులను వినియోగిస్తారు. ఆరు సంవత్సరాలపాటు విద్యార్థులు కఠోర శ్రమ చేస్తారు. కానీ కోర్సు పూర్తయ్యాక ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల వారు ఎదుర్కొనే నిరాశ వ్యక్తిగత విషాదం మాత్రమే కాదు, అది సమాజం మొత్తం ఆలోచించాల్సిన సమస్య.

మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఫార్మ్–డి పట్టభద్రుల వృత్తిపరమైన పాత్రను చట్టం ఇప్పటికే గుర్తించింది. క్లినికల్ ఫార్మసిస్టుల బాధ్యతలు స్పష్టంగా నిర్వచించబడ్డాయి. రోగులకు మందుల వినియోగంపై సలహాలు ఇవ్వడం, మెడికేషన్ థెరపీ మేనేజ్‌మెంట్ నిర్వహించడం, ఔషధ దుష్ప్రభావాలను పర్యవేక్షించడం, డ్రగ్ రిజిమెన్ సమీక్షించడం, ఫార్మాస్యూటికల్ కేర్ అందించడం, వైద్యులకు శాస్త్రీయ సమాచారాన్ని అందించడం వంటి అనేక కీలక బాధ్యతలను చట్టపరంగా గుర్తించారు. అంటే ఈ అర్హత కలిగిన నిపుణుల అవసరాన్ని విధానపరంగా అంగీకరించారు. అయితే ఆ గుర్తింపు ఆసుపత్రులలో, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో, నియామక ప్రక్రియల్లో ఎందుకు కనిపించడం లేదు? చట్టం ఒకటి చెబుతుంటే వ్యవస్థ మరొకటి ఎందుకు అమలు చేస్తోంది? ఇదే నేడు ఫార్మ్–డి పట్టభద్రులు అడుగుతున్న ప్రధాన ప్రశ్న.

ప్రస్తుత భారత ఆరోగ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను పరిశీలిస్తే ఫార్మ్–డి నిపుణుల అవసరం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. యాంటీబయాటిక్ దుర్వినియోగం, ఔషధ నిరోధకత, బహుళ ఔషధ వినియోగం, దీర్ఘకాలిక వ్యాధుల పెరుగుదల, మందుల దుష్ప్రభావాలు వంటి సమస్యలు ఆరోగ్య వ్యవస్థపై భారీ భారం మోపుతున్నాయి. ఒక రోగి ఒకేసారి అనేక మందులు వాడుతున్నప్పుడు వాటి మధ్య ప్రమాదకరమైన పరస్పర ప్రభావాలను గుర్తించడం ప్రత్యేక నైపుణ్యం అవసరమైన పని. సరైన రోగికి సరైన మందు, సరైన మోతాదులో, సరైన వ్యవధికి అందుతోందా అనే విషయాన్ని పర్యవేక్షించడం కూడా అత్యంత ముఖ్యమైన బాధ్యత. ఈ పనులను నిర్వహించడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఫార్మ్–డి పట్టభద్రులు అందుబాటులో ఉన్నప్పటికీ వారిని సమర్థవంతంగా వినియోగించకపోవడం ప్రజారోగ్య వ్యవస్థకు కూడా నష్టమే.

ఇదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల కొరత కొనసాగుతూనే ఉంది. అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇంకా అనధికారిక వైద్య సేవలపై ఆధారపడుతున్న వాస్తవాన్ని ఎవరూ పూర్తిగా ఖండించలేరు. ఆరోగ్య సేవలలో ఉన్న ఖాళీలను పూరించడానికి ప్రభుత్వం ఎన్నో ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోంది. కానీ మరోవైపు చట్టబద్ధంగా శిక్షణ పొందిన, ఆరోగ్యరంగానికి సంబంధించిన ఉన్నత అర్హత కలిగిన వేలాది మంది యువత నిరుద్యోగులుగా ఉండటం ఒక విధానపరమైన వైరుధ్యంగా కనిపిస్తుంది. ఇక్కడ స్పష్టంగా గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే ఫార్మ్–డి పట్టభద్రులు వైద్యుల స్థానాన్ని కోరుకోవడం లేదు. వారు స్వతంత్ర అల్లోపతి వైద్యులుగా గుర్తింపు కోరడం లేదు. వారు తమ విద్య, శిక్షణ, చట్టపరమైన పరిధికి అనుగుణంగా ఉన్న వృత్తిపరమైన పాత్రను మాత్రమే కోరుకుంటున్నారు. ఇది ఎలాంటి అసాధారణ డిమాండ్ కాదు.

ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన ఆరోగ్య వ్యవస్థలు క్లినికల్ ఫార్మసీ సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయి. అమెరికా, కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఐర్లాండ్ వంటి దేశాలలో క్లినికల్ ఫార్మసిస్టులు ఆరోగ్య బృందంలో కీలక భాగస్వాములుగా వ్యవహరిస్తున్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సులు, క్లినికల్ ఫార్మసిస్టులు కలిసి పనిచేసే విధానం అక్కడ సాధారణం. భారతదేశంలో చదివిన అనేక మంది ఫార్మ్–డి పట్టభద్రులు విదేశాలకు వెళ్లి అత్యున్నత స్థాయిలో సేవలందిస్తున్నారు. విదేశాల్లో గౌరవం పొందుతున్న అదే అర్హత స్వదేశంలో సరైన అవకాశాల కోసం ఎదురుచూడాల్సి రావడం బాధాకరమైన వాస్తవం.ఈ పరిస్థితి కేవలం ఫార్మ్–డి పట్టభద్రుల సమస్యగా మాత్రమే చూడకూడదు. ఇది విద్యా విధానం, ఆరోగ్య విధానం, యువత ఉపాధి, ప్రజారోగ్య భద్రత, ప్రభుత్వ విశ్వసనీయతకు సంబంధించిన అంశం. ఒకవైపు ప్రభుత్వం ఆరోగ్య రంగంలో నాణ్యత పెంచాలని చెబుతోంది. మరోవైపు ఆ లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించడంలో వెనుకబడుతోంది. ఈ విరుద్ధ పరిస్థితిని ఎంతకాలం కొనసాగించగలం అనే ప్రశ్నను ఇప్పుడు విధాన నిర్ణేతలు తమను తాము అడగాల్సిన సమయం వచ్చింది. రాజ్యాంగం సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజారోగ్య పరిరక్షణ వంటి విలువలను ప్రభుత్వాలపై బాధ్యతగా మోపింది. విద్యను అందించడం మాత్రమే ప్రభుత్వ బాధ్యత కాదు. ఆ విద్యకు సముచితమైన వృత్తిపరమైన అవకాశాలు కల్పించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. ఒక కోర్సుకు అధికారిక గుర్తింపు ఇచ్చి, వేలాది మంది విద్యార్థులను అందులో చేరమని ప్రోత్సహించి, తరువాత వారికి తగిన అవకాశాలు కల్పించకుండా వదిలేయడం ప్రజా విధానాలపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుంది.ఇప్పటికైనా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశాన్ని అత్యవసర ప్రాధాన్యంతో పరిశీలించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్లినికల్ ఫార్మసిస్టు పోస్టులను సృష్టించాలి. వైద్య కళాశాలలు, బోధనా ఆసుపత్రులు, సూపర్ స్పెషాలిటీ కేంద్రాల్లో క్లినికల్ ఫార్మసీ సేవలను సంస్థాగతంగా అమలు చేయాలి. ఫార్మకోవిజిలెన్స్, డ్రగ్ ఇన్ఫర్మేషన్ సెంటర్లు, మెడికేషన్ సేఫ్టీ కార్యక్రమాల్లో ఫార్మ్–డి పట్టభద్రులకు అవకాశాలు కల్పించాలి. ప్రజారోగ్య కార్యక్రమాల్లో వీరి సేవలను అనుసంధానించాలి. నియామక వ్యవస్థలో వీరికి స్పష్టమైన స్థానం కల్పించాలి.

ఫార్మ్–డి పట్టభద్రులు ప్రత్యేక హక్కులు కోరుకోవడం లేదు. వారు తమకు చట్టం గుర్తించిన వృత్తిపరమైన స్థానం మాత్రమే కోరుకుంటున్నారు. వారు ఇతర వృత్తుల హక్కులను హరించమని అడగడం లేదు. వారు చదివిన విద్యకు తగిన గౌరవం, తమ నైపుణ్యానికి తగిన అవకాశాలు, సమాజానికి సేవ చేసే అవకాశం మాత్రమే కోరుతున్నారు. ఇది రాజ్యాంగబద్ధమైన డిమాండ్. ఇది న్యాయబద్ధమైన డిమాండ్. ఇది ప్రజారోగ్య ప్రయోజనాలకు అనుకూలమైన డిమాండ్.2008లో ప్రారంభమైన ఫార్మ్–డి కోర్సు నేడు ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. ఈ దశలో కూడా పాలకులు స్పష్టమైన నిర్ణయాలు తీసుకోకపోతే వేలాది మంది యువత భవిష్యత్తు మరింత అనిశ్చితిలోకి వెళ్లే ప్రమాదం ఉంది. విద్యార్థుల ఆశలు, తల్లిదండ్రుల త్యాగాలు, ప్రజారోగ్య అవసరాలు, చట్టం ఇచ్చిన గుర్తింపు, ఇవన్నీ నేడు ఒకే ప్రశ్నను అడుగుతున్నాయి. ఫార్మ్–డి పట్టభద్రులకు న్యాయం ఎప్పుడు?

ఆ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఇక విద్యార్థులపై లేదు. అది పూర్తిగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉంది. ఎందుకంటే ఇది కేవలం ఉద్యోగాల కోసం జరుగుతున్న పోరాటం కాదు. ఇది విద్యకు న్యాయం కోసం, చట్టానికి గౌరవం కోసం, ప్రజారోగ్య భద్రత కోసం, వేలాది మంది యువత భవిష్యత్తు కోసం జరుగుతున్న న్యాయమైన పోరాటం ఇది గుర్తించాల్సిన అవసరం పాలకుల పైన ఎంతైనా ఉంది.



**మన్నారం నాగరాజు**
**సామాజిక రాజకీయ విశ్లేషకులు**

# జయశంకర్ సార్ కల... తెలంగాణకు దిక్సూచి!



తెలంగాణ అనే భావనకు సిద్ధాంత రూపం ఇచ్చిన మహనీయుల్లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు ప్రధానంగా నిలుస్తుంది. తెలంగాణ ఉద్యమ చరిత్రలో అనేక మంది నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పోరాడినా, ఆ పోరాటానికి మేధోబలం అందించిన వ్యక్తి జయశంకర్ సారే. రాష్ట్ర ప్రజల ఆవేదనను గణాంకాలతో, చారిత్రక ఆధారాలతో, రాజ్యాంగబద్ధమైన వాదనలతో దేశం ముందుంచిన గొప్ప ఆలోచనాపరుడాయన. తెలంగాణ కోసం ఆయన చేసిన పోరాటం పదవుల కోసం కాదు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదు. ప్రాంతీయ అసమానతలను తొలగించి, తెలంగాణ ప్రజలకు న్యాయం జరగాలన్న సంకల్పంతో ఆయన జీవితాంతం శ్రమించారు. ఉద్యోగాలు, నీళ్లు, నిధులు, స్వాభిమానం అనే అంశాల చుట్టూ తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర అపారమైనది. అందుకే ఆయనను తెలంగాణ సిద్ధాంతకర్తగా గౌరవిస్తారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జయశంకర్ కలలు ఎంతవరకు నెరవేరాయనే ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన అవసరం ఉంది. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని పరిపాలనలో పూర్తిగా ప్రతిబింబించలేకపోయింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్య విలువలు బలోపేతం కావాలి, కానీ మరింత దిగజారి పోయాయి. ప్రజాస్వామ్యానికి బదలు, ఫాంహౌజుస్వామ్యం మొదలైంది. అధికార వికేంద్రీకరణ జరగాలి, కానీ, అధికార కేంద్రీకరణ బలంగా జరిగింది. యువతకు అవకాశాలు పెరగాలి, సామాన్య ప్రజల భాగస్వామ్యం పెరగాలి. కానీ కల్వకుంట్ల కుటుంబ భాగస్వామ్యమే కనిపించింది.జయశంకర్ సార్ ఆశించిన తెలంగాణ అంటే కేవలం కొత్త రాష్ట్రం కాదు. అది సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, పారదర్శక పాలన, ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా ఉండే రాష్ట్రం. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పాలన సాగిందా లేదా అన్నది చరిత్రే నిర్ణయించింది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నేతలకు తగిన బుద్ధి చెప్పారు. ఉద్యమం ద్వారా వచ్చిన ఆశలు, ఆకాంక్షలు అన్నీ నెరవేరాయనే భావన మాత్రం ప్రజల్లో ఏమాత్రం కనిపించలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తిరిగి గుర్తు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఉద్యోగాల భర్తీ, విద్యా రంగానికి ప్రాధాన్యం, సంక్షేమంతో పాటు అభివృద్ధిపై దృష్టి, పరిపాలనలో పారదర్శకత పెంచే చర్యలు వంటి అంశాలు ప్రజల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి. నాడు తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం జరగగ్గా... నేడు రేవంతన్న నాయకత్వంలో ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రత్యేకంగా ఒక కమిటీ ఏర్పాటైంది. ఇవి ఇంకా ప్రారంభ దశలో ఉన్నప్పటికీ, తెలంగాణను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తీర్చిదిద్దాలనే ప్రయత్నంగా చూడవచ్చు. జయశంకర్ సార్ జీవితాన్ని పరిశీలిస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. ఆయన వ్యక్తుల కోసం కాదు, విలువల కోసం పోరాడారు. ఆయనకు తెలంగాణ అంటే అధికార మార్పు కాదు; ప్రజల జీవితాల్లో మార్పు. తెలంగాణ అంటే కేవలం భౌగోళిక సరిహద్దు కాదు; అది స్వాభిమానం, ఆత్మగౌరవం, సమాన అవకాశాల ప్రతీక. ఆయన ఆ మహనీయుడి జయంతి సందర్భంగా నేడు ప్రొఫెసర్ జయశంకర్‌ను స్మరించుకోవడం అంటే ఆయన విగ్రహాలకు పూలమాలలు వేయడం మాత్రమే కాదు. ఆయన చూపిన మార్గంలో నడవడం, ఆయన కలల తెలంగాణను నిర్మించడం. రాజకీయ పార్టీలు మారవచ్చు, ప్రభుత్వాలు మారవచ్చు. కానీ జయశంకర్ ఆలోచనలు, తెలంగాణపై ఆయనకున్న ప్రేమ, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత శాశ్వతం. తెలంగాణ భవిష్యత్తు గురించి ఆలోచించే ప్రతి ఒక్కరూ ఒక ప్రశ్న వేసుకోవాలి. మనం నిర్మిస్తున్న తెలంగాణ జయశంకర్ సార్ కలగన్న తెలంగాణేనా? ఆ ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పగలిగిన రోజే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుంది. అది రేవంతన్న పాలనతోనే సాధ్యమవుతుందని ప్రగాఢ విశ్వాసం ప్రతి ఒక్కరిలో ఉంది.



**సత్తు మల్లేష్,**
**జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్,**
**కరీంనగర్**

# భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ -1964 ) జాతీయ సమావేశం విజయవంతం

- **సెక్రటరీ జనరల్‌గా ఎస్.బి. శ్రీనివాస చారి ఏకగ్రీవ ఎన్నిక**

**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**





హైదరాబాద్‌లో నిర్వహించిన భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ – 1964) జాతీయ జనరల్ బాడీ సమావేశాలు అత్యంత విజయవంతంగా ముగిశాయి. దేశం నలుమూలల నుంచి సుమారు 3,500 మంది జీవిత బీమా ఏజెంట్లు, ప్రతినిధులు మరియు జాతీయ నాయకులు ఈ మహాసభలో పాల్గొన్నారు.సమావేశం అనంతరం జరిగిన ఎన్నికల్లో జాతీయ అధ్యక్షులుగా ఢిల్లీకి చెందిన సతీందర్ సింగ్ కాలా, సెక్రటరీ జనరల్‌గా హైదరాబాద్‌కు చెందిన ఎస్.బి. శ్రీనివాస చారి, జాతీయ ఉపాధ్యక్షులుగా సింగారపు శ్రీనివాస్ , జాతీయ కోశాధికారిగా బొడ్డుపల్లి శ్రీరామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులను భారతదేశపు నంబర్ వన్ చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్, మాజీ సిఎల్ఐఏ ఛైర్మన్, లియాఫీ –1964 జనరల్ బాడీ సమావేశ అడ్వైజరీ కమిటీ సహ–ఛైర్మన్ కౌటికె విఠల్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఇదే రోజు సెక్రటరీ జనరల్ ఎస్.బి. శ్రీనివాస చారి జన్మదినం కూడా కావడంతో, ఆయనను సభా వేదికపై గజమాలతో సత్కరించి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ విజయవంతమైన సమావేశం కోసం గత రెండు నెలలుగా నిరంతరం శ్రమించి విశేష కృషి చేసిన ఆయన సేవలను నాయకులు కొనియాడారు.

ఈ సందర్భంగా కౌటికే విఠల్ మాట్లాడుతూ ప్రతి సభ్యుడు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సమాఖ్య చరిత్ర, లక్ష్యాలు, విధానాలను పూర్తిగా తెలుసుకోవాలని, అవసరమైతే సీనియర్ నాయకుల ద్వారా అవగాహన పొందాలని సూచించారు.ప్రతి జీవిత బీమా ఏజెంట్‌కు నాణ్యమైన శిక్షణ అందేలా ఎల్ ఐ సి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఆ బాధ్యతను లియాఫీ –1964 ప్రాధాన్యంగా స్వీకరించాలని కోరారు.క్లబ్ సభ్యత్వం పొందిన ఏజెంట్లకు వారి హోదాకు తగిన సౌకర్యాలు, గౌరవం మరియు ప్రోత్సాహకాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు పి. రామస్వామి, ప్రధాన కార్యదర్శి డి. సునీల్ కుమార్, ఉమెన్స్ ఎంపవర్‌మెంట్ కేంద్ర ఉపాధ్యక్షురాలు ఈ. హేమలత, జోన్ ఉపాధ్యక్షురాలు ఎ. విజయలక్ష్మి , ఎ. రాణి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు...

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేయడాన్ని జయశంకర్ సార్ మొదటి నుంచే వ్యతిరేకించారని సీఎం గుర్తు చేశారు. విలీనంతో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు నిరంతరం వివరిస్తూ, ఆరు దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు.

# నీట్ అభ్యర్థులకు సీఎం...

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు.

చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా నిబంధనలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్ష రాయాలని సీఎం సూచించారు. విద్యార్థులందరూ తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది

- రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం వెలుతురు జూన్ 20:**




ఇబ్రహీంపట్నం టిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా బిఅర్ఎస్ పార్టీఅధ్యక్షు డు ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమ లు చేయడంలో పూర్తిగా విఫలమైందని ప్రజలదృష్టి మళ్లించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయం సాగునీరు తాగునీరు విద్యుత్ సంక్షేమం పారిశ్రామిక రంగా ల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు పదేళ్ల పాటు తెలంగాణను అభివృద్ధి ప థంలో నడిపించిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం ద్వారా కాంగ్రెస్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు రైతు సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని రైతుబంధు పథకం ద్వారా72 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం అందించామని రైతు బీమాపథకం ద్వారా వేలాది రైతు కుటుంబాలకు భరోసా కల్పించామని గుర్తు చేశారు గత బీఆర్ఎస్ హయంలో దేశంలోనే అత్యధికంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినత ర్వాత రైతు భరోసా అమలులో స్పష్టత లేకుండా వ్యవహరిస్తూ రైతులను అయో మయానికి గురి చేస్తోందని విమర్శించారు రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని పూర్తిగా అమలు చేయకుండా అ నేక నిబంధనలు పెట్టి రైతులను మోసం చేసిందన్నారు ఎన్నికల ముందు చెప్పిన మాటలకు అధి కారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పనులకు పొంతన లేకుండా పోయిందని అన్నారు బీఆర్ఎస్ పాలనలో యాసంగి వానాకాలం పంటల ఉత్పత్తిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మిషన్ భగీరథ ద్వారా ప్రతిఇంటికి తాగునీరు అందించామని 24 గంటల ఉచిత నాణ్యమైన వి ద్యుత్‌ను రైతులకు అందించామని తెలిపారు కృష్ణా జలాల విషయంలో రాష్ట్రప్ర యోజనాలను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని ఆరోపించారు ప్రజలకు ఇచ్చిన హామీలనుఅమ లు చేయకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం మానుకొని పాలనపై దృష్టి సారించాలని కాంగ్రె స్ ప్రభుత్వానికి సూచించారు తెలంగాణ ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు అలాగే చిట్ చాట్ లో మాట్లాడుతూ మొన్న ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించిన ఆరుట్లమోడల్ స్కూల్ నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వమని ఉన్న స్కూల్ కు కలర్ లు వేసి తామే కట్టించినట్టు ప్ర చారం చేస్తున్నారు అలాగే ఇప్పటికే 4సార్లు నియోజకవర్గానికి విచ్చేసిన ముఖ్యమంత్రి ఎన్ని ని ధులు కేటాయించారో చెప్పాలి స్థానిక ఎమ్మెల్యే ఎన్నినిధులు అడిగారో కూడా నిరూపించాలిని యోజకవ ర్గంలోనే పెద్ద గ్రామమైన ఆరుట్లకు నిధులు కేటాయించాలని సర్పంచ్ వినతిపత్ర మి వ్వ గా దానికి పక్కన పెట్టడం సరికా లదని పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధి పనిచేయాలని మంత్రి పదవి ఆశతో గ్రామాల అభివృద్ధి పక్కన పెట్టడం సరి కాదన్నారు కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి ఇబ్రహీంపట్నం మండలం మాజీ ఎంపీపీ కృపేష్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి బిఆ ర్ఎస్ పార్టీ యాచారం మండలం అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ మంచాల మండల అధ్యక్షుడు చీరాల రమేష్ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా హయత్ నగర్ నారాయణ స్కూల్ లో యోగ డే నిర్వహణ

**హయత్ నగర్ వెలుతురు జూన్ 20:**



హయత్ నగర్ నారాయణ పాఠశాలలో యోగా డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జూన్ 21 న "అంతర్జాతీయ యోగా డే" జరుపుకుంటాము. ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం రవీంద్ర బాబు గారు మరియు ఏ.ఓ చంద్రశేఖర్, ప్రిన్సిపల్ మానస మరియు వైస్ ప్రిన్సిపల్ కవిత, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మానస మాట్లాడుతూ యోగాతో ప్రశాంతత, విశ్రాంతి లభించడమే కాక మానసిక ఆరోగ్యమూ కూడా మెరుగవుతుందని, విద్యార్థులు రోజూ యోగా చేస్తే జ్ఞాపకశక్తి మెరుగై మెదడు చురుగ్గా పని చేస్తుందని, స్థిరమైన యోగాసనాల వల్ల శరీర అవయవాలకు మనసుకు మధ్య సమన్వయం మెరుగై ఏకాగ్రత పెరు గుతుందని, మొదలగు ముఖ్యమైన అంశాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి పిల్లలకు తమ పూర్తి సహకారాన్ని అందించారు.

## లిబర్టీలో టీటీడీ 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- శ్రీవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రత్యేక పూజలు



**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**

హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ డివిజన్ పరిధిలో లిబర్టీ వద్ద ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, జై కృష్ణ, అభిషేక్‌తో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

## ఘనంగా మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శాలువాలతో ఘన సన్మానం....
- కార్యక్రమంలో హాజరైన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్, విట్టల్ గౌడ్...
- గౌడ కుల నాయకులు, కార్యకర్తల భారీ పాల్గొనికతో సందడి....

**జహీరాబాద్ వెలుతురు, జూన్ 20:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం దిగ్వాల్ గ్రామ మాజీ ఎంపిటిసి దుర్గం శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను జహీరాబాద్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్‌కు పూలమాలలు, శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఇటీవల జరిగిన మున్సిపల్, సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన గౌడ కులానికి చెందిన ప్రజాప్రతినిధులను కూడా శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. రంజోల్ జనాభాయి ప్రతినిధి నరేష్ గౌడ్, బీజేపీ కౌన్సిలర్ భావన గౌడ్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్, గుంతమర్పల్లి సర్పంచ్ నర్సిములు గౌడ్, దప్పూర్ సర్పంచ్ ప్రతినిధి కిరణ్ గౌడ్‌లను అభినం దించారు.అలాగే జాతీయ గౌడ సంఘం అధ్యక్షుడు రామారావు గౌడ్ జన్మదినాన్ని కూడా కేక్ కట్ చేసి నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈ. విఠల్ గౌడ్, ప్రభు గౌడ్, లక్ష్మణ్ గౌడ్, రంగయ్య గౌడ్, రాజు గౌడ్, నవీన్ గౌడ్, బాలరాజ్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, అంజయ్య గౌడ్, వరుణ్ గౌడ్, రాహుల్ గౌడ్, అనురాధ గౌడ్, రాజమణి గౌడ్‌తో పాటు గౌడ సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన సదస్సు

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) జూన్ 20:**



కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్ల సిబ్బంది, హోంగార్డులకు ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై శనివారం జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ బిల్డింగ్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ప్రముఖ ఫైనాన్షియల్ అడ్వైజర్ కౌశిక్ మరిడి ముఖ్య వక్తగా హాజరై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. నెలవారీ వేతనంలో పొదుపు పాటించాల్సిన విధానాలు, పొదుపు చేసిన మొత్తాన్ని సురక్షితంగా ఇన్వెస్ట్ చేసే మార్గాలు, దీర్ఘకాలిక ఆర్థిక సమృద్ధి సాధించే పద్ధతులపై PPT ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం సిబ్బంది అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈకార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ACP బాల గంగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాలుగు పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది, హోంగార్డులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగేందుకు ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని ఏసిపి బాల గంగిరెడ్డి అభిప్రాయపడ్డారు.

## విద్య, సంక్షేమం, ఉపాధితో బీసీల సాధికారతే లక్ష్యం

- బోనాల పండుగ నేపథ్యంలో జూలై 14-24 మధ్య హెచ్ఎండిఏ గ్రౌండ్స్ లో కుల వృత్తుల ప్రదర్శన మట్టి కుండల స్టాల్స్ ఏర్పాటు
- బీసీ స్టడీ సర్కిళ్లలో మరిన్ని సంస్కరణలు జరగాలి
- త్వరలో సిద్దిపేట లో నూతనంగా నిర్మించిన బీసీ స్టడీ సర్కిల్ భవనం ప్రారంభం
- బీసీ సంక్షేమ శాఖ పనితీరుపై రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**



బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని జిల్లా బీసీ అభివృద్ధి అధికారులు, సహాయ బీసీ అభివృద్ధి అధికారులు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు మరియు శాఖాధికారులతో ప్రజా భవన్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల విద్యా, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాల ద్వారా బీసీ యువతను సాధికారత కలిగిన వర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.2025-26 విద్యా సంవత్సరంలో బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు 96.05 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని మంత్రి తెలిపారు. రాష్ట్ర సగటు ఉత్తీర్ణత శాతం 95.15 కంటే ఇది అధికమని పేర్కొన్నారు. పరీక్షలకు హాజరైన 4,941 మంది విద్యార్థుల్లో 4,746 మంది ఉత్తీర్ణులయ్యారని, రాష్ట్రవ్యాప్తంగా 285 హాస్టళ్లు 100 శాతం ఫలితాలు సాధించాయని వెల్లడించారు. 641 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో బీసీ హాస్టళ్లలో 51.63 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, హనుమకొండ జిల్లాలు మెరుగైన ఫలితాలు సాధించాయని తెలిపారు. రెండో సంవత్సరం పరీక్షల్లో 71.85 శాతం ఉత్తీర్ణత నమోదైందని, హనుమకొండ, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు జిల్లాలు ఉత్తమ ఫలితాలు సాధించాయని వెల్లడించారు. తక్కువ ఫలితాలు సాధించిన జిల్లా అధికారులను మందలించారు. ఈ సంవత్సరం మంచి మార్కులు సాధించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు కోసం ప్రత్యేక శిక్షణ, మెంటరింగ్, మోడల్ పరీక్షలు నిర్వ హించాలని అధికారులకు సూచించారు. అదనపు విద్యా సహాయం అవసరమైన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ విద్యా సంవత్సరంలో బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు యూనిఫాం క్లాత్, నోట్‌బుక్స్, బెడ్‌షీట్లు, ట్రంక్ బాక్స్, స్కూల్ బ్యాగ్, ట్రాక్‌సూట్, షూస్, సాక్స్, బ్లాంకెట్లు, స్టేషనరీ సామగ్రి తదితర అవసరమైన వస్తువులతో కూడిన సమగ్ర వెల్కమ్ కిట్ అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.హాస్టళ్లలో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని, రిజర్వేషన్ విధానం ప్రకారం అడ్మిషన్లు చేపట్టాలని అధికా రులకు సూచించారు. జూన్ నెలాఖరులోపు అన్ని హాస్టళ్లలో పేరెంట్-టీచర్ సమావేశాలు నిర్వహించి విద్యార్థుల పురోగతి, హాస్టల్ సౌకర్యాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్ర మాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.విద్యార్థుల భద్రత, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. హాస్టల్ ప్రాంగణాల పరిశుభ్రత, కలుపు మొక్కల తొలగింపు, నిల్వ నీటి నిర్మూలన, ఎలుకల బొరియల తొలగింపు, పెస్ట్ కంట్రోల్, ఫాగింగ్, వాటర్ ట్యాంకుల శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. RO ప్లాంట్లు, వాటర్ కూలర్లు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషకాహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నిర్ణీత డైట్ మెనూను కచ్చితంగా అమలు చేయడంతో పాటు నాణ్యమైన బియ్యం, పప్పులు, కూరగాయలు, గుడ్లు, పాలు సరఫరా చేయాలని సూచించారు.ప్రతి విద్యార్థికి అకడమిక్ ప్రొఫైల్, ఆరోగ్య ప్రొఫైల్ రూపొందించి వారి విద్యా పురోగతి, ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. పరీక్షల ఒత్తిడి, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం పెంపు కోసం కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న SEED పథకం ద్వారా DNT, NT, SNT వర్గాల అభివృద్ధికి అందుతున్న ప్రయోజనాలపై అర్హులైన లబ్ధిదారులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.బోనాల పండుగ సందర్భంగా జూలై 14 నుండి 24 మధ్య హెచ్ఎండిఏ గ్రౌండ్స్ వద్ద కుల వృత్తుల ప్రదర్శన, మట్టి కుండల స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికా రులను ఆదేశించారు. 33 జిల్లా వెనుకబడిన తరగతుల సర్పంచ్ లు , ఉప సర్పంచ్ లు , కార్పొరేటర్లు , కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు , నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారితో జిల్లా బీసీ అభివృద్ధి అధికారులు సమావేశాన్ని ఏర్పాటు చేసి బీసీ సంక్షేమశాఖ అమలు చేస్తున్న పథకాలు సంక్షేమ కార్యక్రమాలపై చర్చించాలన్నారు. కుట్టు మిషన్ పథకంలో జిల్లా కలెక్టర్ లతో బీసీ సంక్షేమ అధికారులు సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.బీసీ, ఈబీసీ వర్గాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి పథకం దరఖాస్తుల పెండింగ్ లేకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరించి అర్హులైన లబ్ధి దారులకు సకాలంలో గ్రీన్ ఛానల్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బీసీ స్టడీ సర్కిల్లో మరిన్ని సంస్కరణలు తీసుకురావాలని సూచించారు. 12 యూట్యూబ్ ఛానల్స్ ద్వారా నిరంతరం పోటీ పరీక్షలకు గైడెన్స్ అడుగుతున్నామని , స్టడీ సర్కిల్ ఇయర్ బుక్ విడుదల చేశామని తెలిపారు.మోటివేషనల్ సాంగ్ ద్వారా విద్యార్థుల ప్రేరణ కల్పిస్తున్నామని తెలిపారు. మంచి అనుభవం ఉన్న ఫాకల్టీ ద్వారా శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు.త్వరలో సిద్దిపేట లో స్వంత స్టడీ సర్కిల్ భవనం ప్రారంభం కానుందని తెలిపారు. సొంత భవనాలు నిర్మాణం పూర్తి చేసి అందులో విషయ పరిజ్ఞానం ఉన్న చిత్రాలు, చార్టులు, మ్యాపులు రూపొందించామని ఆదేశించారు.రాష్ట్రంలోని 12 బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా UPSC, గ్రూప్స్, SSC, బ్యాంకింగ్, RRB తదితర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తు న్నామని మంత్రి తెలిపారు.సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమశాఖ ప్రభుత్వ సలహాదారు వి. హన్మంతరావు, బీసీ సంక్షేమశాఖ కమిషనర్ బాలమయదేవి, బీసీ సంక్షేమశాఖ అధికారులు మల్లయ్య బట్టు,అలోక్ కుమార్, మామిడి హరికృష్ణ, జిల్లా బీసీ అభివృద్ధి అధికారులు , సహాయ బీసీ అభివృద్ధి అధికారులు , బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ లు , వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## యోగా చేస్తే యోగం చేయకపోతే రోగం: కోటిరెడ్డి

**కుత్బుల్లాపూర్(వెలుతురు ప్రతినిధి)జూన్ 20:**




అంతర్జాతీయ యోగా దినోత్సవంలో బి.పి.ఎస్. ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థులు చింతల్, వెంకటేశ్వర నగర్‌లోని బి.పి.ఎస్. ఒలింపియాడ్ పాఠశాలలో శనివారం పాఠశాల చైర్మన్ టి.వి.ఆర్.కోటిరెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా బాలకృష్ణ విచ్చేసి విద్యార్థుల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో ఆసనాలను ప్రదర్శించి, యోగా చేయడం వల్ల శరీర అవయవాలకు కలిగే ప్రయోజ నాలను విద్యార్థులకు వివరించారు.అనంతరం చైర్మన్ టి.వి.ఆర్. కోటిరెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి సూర్య నమస్కారాలు, పద్మాసనం, వజ్రాసనం, గోముఖాసనం వంటి పలు యోగా ఆసనాలను నిర్వహించారు. ప్రతి ఆసనం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ "యోగ చేస్తే యోగం... చేయకపోతే రోగం" అనే సందేశాన్ని అందించారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చని తెలిపారు. యోగాను నిర్లక్ష్యం చేస్తే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులకు సూచించారు.ఈకార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అనురాధ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పరకాలలో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం.. 5307 కేసుల పరిష్కారం

**పరకాల, వెలుతురు జూన్ 20:**

పరకాల జూనియర్ సివిల్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయ వంతంగా ముగిసింది. కోర్టులో పెండింగ్‌లో ఉన్న వివిధ సివిల్, క్రిమినల్ కేసులను ఇరువర్గాల పరస్పర అంగీకారంతో రాజీ మార్గంలో పరిష్కరించారు.మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. సాయి శరత్ నేతృత్వంలోని తొలి బెంచ్, న్యాయమూర్తి బోడ్డు శ్రీవలి శైలజ ఆధ్వర్యంలోని రెండో బెంచ్ సమర్థవంతంగా విచారణ చేపట్టి రికార్డు స్థాయిలో మొత్తం 5307 కేసులను పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు.పరిష్కరించిన కేసుల్లో 5263 క్రిమినల్ కేసులు, 8 బ్యాంకు పీఎల్‌సీ కేసులు ఉండగా, ఈ ప్రక్రియ ద్వారా మొత్తం రూ.16,00,960 నగదు వసూలైనట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, లోక్ అదాలత్‌ను "ప్రజా కోర్టు"గా అభి వర్ణించారు. న్యాయవ్యవస్థపై భారాన్ని తగ్గించడంతో పాటు, సామాన్య ప్రజలకు ఉచితంగా, త్వరితగతిన న్యాయం అందించడమే ఈ వేదిక ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.కోర్టు పరిధిలోకి వచ్చిన కేసులే కాకుండా, వివాదాలు ప్రారంభ దశలోనే రాజీ చేసుకోవడం ద్వారా సమయం, ధనం రెండూ ఆదా అవుతాయని ప్రజలకు సూచించారు.

# చండూరు ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్‌గా చెరుపల్లి ఆంజనేయులు

**చండూరు వెలుతురు జూన్ 20:**



గతంలో చండూరు FSCS చైర్మన్ గా ఉన్న కోడి సుష్మ గారు చండూరు మున్సిపాలిటి కౌన్సిలర్ గా ఎన్నిక అయి ఉన్నందున చండూరు FSCS చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో ఈరోజు చండూర్ FSCS నాన్ ఆఫీసియల్ సభ్యుల నుండి ఒకరిని చైర్మన్ గా ఎన్నుకునే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు నిర్వహించారు. గట్టుపల్ గ్రామానికి చెందిన డైరెక్టర్ చెరుపల్లి ఆంజనేయులు ను చైర్మన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా అతనిని ఎనిమిది మంది డైరెక్టర్లు ఆమోదించడంతో చైర్మన్ గా ఎంపికయ్యారు... ఎంపిక ప్రక్రియను జిల్లా సహకార శాఖ అధికారి ఆదేశాల మేరకు FSCS అధికారులు ఈ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేశారు . చండూరు FSCS లో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా గట్టుపల్ కు చెందిన దుబ్బ రాములు అనే డైరెక్టర్ డిఫాల్ట్ అవ్వడం, కోడి సుష్మ కౌన్సిలర్ గా ఎన్నిక కావడంతో 11 మంది డైరెక్టర్లు ఉన్నారు.. వీరిలో 8 మంది చెరుపల్లి ఆంజనేయులకు ఆమోదం తెలపడంతో చెరుపల్లి ఆంజనేయులు ను చైర్మన్గా ఎంపిక చేయడం జరిగింది చైర్మన్గా ఎంపికైన చెరుపల్లి ఆంజనేయులకు మాజీ చైర్మన్ కోడి సుష్మ గారితో పాటు డైరెక్టర్లు చండూరు మండల ప్రముఖులు చండూరు పట్టణ ప్రముఖులు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ డిసిసిబి మాజీ అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు తో పాటు చండూరు పట్టణ ముఖ్య నాయకులు, చండూర్ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేకుండా నడుపుతున్న స్కూల్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పల్లగొర్ల మోదీరాందేవ్**

రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 20: పర్మిషన్ లేని చౌటుప్పల్ ట్రినిటీ విద్యాసంస్థ( పుస్తకాలు) సీజ్ చేసిన విద్యాధికారులు విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న విద్యా సంస్థలను సీజ్ చేయాలన్నారు. బీసీ సంఘం నాయకులు చౌటుప్పల్ టౌన్ లో ఉన్న ట్రినిటీ విద్యాసంస్థలు 1స్కూలుకు పరిమిషన్ ఉంటే 3 స్కూలు నడుపుతున్నారు. పర్మిషన్ లేకుండా క్లాసులు నిర్వహిస్తున్నారు. ఏదే ఇచ్చాక పుస్తకాలు అమ్ముతున్నారు. ట్రినిటీ విద్యాసంస్థ యజమాన్యం,, విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తే నా ఎనక అధికారులు ఉన్నారు. పర్మిషన్ లేకుండా స్కూల్ నడుపుతా అంటున్నారు. ట్రినిటీ స్కూల్ యజమాన్యం ఫీజుల పేరుతో విద్యార్థుల రక్తం తాగుతున్నారు. ఇదే విషయంపై డీఈవో కి బీసీ సంఘం నాయకులు విషయం తెలియజేస్తే ఎంఈఓ గురువయ్య వారి బృందాన్ని పంపి పర్మిషన్ లేని ట్రినిటీ స్కూల్ ను అందులో దొరికిన బుక్స్ ను సిజ్ చేశారు. సీల్ విధించడం జరిగింది. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారు. పర్మిషన్ లేకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నాయి. ప్రవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నామ్స్ ప్రకారం పర్మిషన్ లేకుండా, బిల్డింగ్ సేఫ్టీ సర్టిఫికెట్ లేకుండా శానిటైజర్ మరియు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించకుండా ఇదేచ్ఛగా పుస్తకాలను ఫిట్నెస్ లేని బతుకు నడుతూ విద్యార్థుల జీవితాలతో ప్రవేట్ స్కూల్లు ఆటలాడుతున్నాయి బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు. స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్లైన్స్ ఉన్న అవి పెడచెవినపెట్టి కాయ కష్టం చేసి సంపాదించుకున్న పేదల సొమ్మును దోచుకుంటున్నారు. 2005 ఫీజు నియంత్రం చట్ట అమలులో ఉన్న అవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు. అలాంటి



ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మనీల్, ఎడ్ల మహాలింగం, నిరంజన్ గౌడ్ , మల్లయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుని తలపిస్తున్న నల్లగొండ చౌరస్తా రోడ్డు

**నార్కట్ పల్లి వెలుతురు జూన్ 20:**



శనివారం కురిసిన వర్షానికి నార్కట్‌పల్లి నల్లగొండ చౌరస్తా సెంటర్ చెరువును తలపించేలా మారింది. భారీగా వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.స్థానికుల కథనం ప్రకారం, కొందరు వ్యాపారులు తమ షాపుల ముందు ఉన్న మోరీలు, డ్రైనేజీలను ఆక్రమించడం, వాటిలో మట్టి పేరుకుపోవడంతో వర్షపు నీరు సక్రమంగా వెళ్లకుండా రోడ్డుపైనే నిలిచిపోతోంది. గత నాలుగు సంవత్సరాలుగా ఈ సమస్య కొనసాగుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చిన్నపాటి వర్షానికే చౌరస్తా ప్రాంతం చెరువును తలపించేలా మారుతుండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే నల్లగొండ చౌరస్తా డేంజర్ జోన్‌గా మారిందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ రోడ్డు మరమ్మతులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వెంటనే డ్రైనేజీలను శుభ్రం చేసి, ఆక్రమణలను తొలగించి, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే స్థానిక సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ చొరవ తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు."ప్రజల ప్రాణాలు పోతే గానీ అధికారులు స్పందించరా?" అంటూ పట్టణ ప్రజలు అధికార యంత్రాంగంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకుని నల్లగొండ చౌరస్తాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో BLA-2ల నియామకం

**నార్కట్ పల్లి వెలుతురు జూన్ 20:**

ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (SIR-2026)లో భాగంగా నార్కెట్‌పల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ తరఫున BLA-2లను నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మరియు హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, SIR అనేది ఎన్నికల కమిషన్ చేపట్టే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమమని తెలిపారు. దీని ప్రధాన ఉద్దేశ్యం ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లను తొలగించడం, కొత్తగా అర్హత పొందిన ఓటర్లను చేర్చడం మరియు ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా రూపొందించడం అని వివరించారు.తెలంగాణలో SIR-2026 ప్రక్రియ జూన్ 25 నుంచి ప్రారంభం కానుందని, ఈ కార్యక్రమంలో బూత్



లెవల్ ఆఫీసర్లు (BLOలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని తెలిపారు. వారితో పాటు పార్టీ తరఫున నియమితులైన BLA-2లు కూడా తమ తమ బూత్ పరిధిలోని ఇళ్లకు వెళ్లి అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించి అధికారులకు అందించాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో ఉండటం, అనర్హుల పేర్లు తొలగించబడటం ఎన్నికల పారదర్శకతకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. SIR-2026 ద్వారా తెలంగాణలో మరింత విశ్వసనీయమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించబడుతుందని చెప్పారు.అందువల్ల BLA-2లు అందరూ SIR కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఓటర్ల వివరాల ధృవీకరణను బాధ్యతగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ అసెంబ్లీ ఇంచార్జి నకిరెకంటి మొగిలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నడింపల్లి శ్రవణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నోముల రాజు, సీనియర్ నాయకులు వడ్డెగోని రామలింగం, యువ నాయకులు పాలకూర రమేష్, యాట చందు, పిట్టల నాగన్న, కొత్త మహేష్, బట్టు సందీప్, జమాండ్ల నవీన్ రెడ్డి, జాల లాలు ప్రసాద్, బింగి సందీప్, పుల్ల సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 20:**



మండలం నీర్నె౦ల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు నూతన పాఠ్య పుస్తకాలు అందజేసినారు. ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపినారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామపంచాయతీ సిబ్బందికి సానిటైజేషన్ కిట్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ లక్ష్మి హెడ్మాస్టర్ రవి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, లింగస్వామి. కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మాజీ వార్డ్ మెంబర్ నోముల ప్రవీణ్, చలమల్ల గోవర్ధన్, చిప్పలపల్లి జితేందర్. గ్రామపంచాయతీ సిబ్బంది ముత్యాల సాయన్న, నోముల శంకర్, చిన్న పాక రాంబాబు, చిప్పలపల్లి సత్తయ్య, నోముల పార్వతమ్మ, చిప్పలపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో - ఉదయాస్తమాన సేవలు

**నార్కట్ పల్లి వెలుతురు జూన్ 20:**

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "DAWN TO DUSK – ఉదయాస్తమాన సేవలు, ఊరూరా వాసవి క్లబ్స్ సేవా భేరి" కార్యక్రమం శనివారం నార్కెట్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దొడ్డ మోహన్ రావు, గెస్ట్ ఆఫ్ హానర్‌గా వనమా శ్యాంప్రసాద్ హాజరయ్యారు. జూన్ 20, 2026న నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ నార్కెట్‌పల్లి ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ స్టేషన్‌లలో అత్యవసర సంప్రదింపు (ఎమర్జెన్సీ) ఫోన్ నంబర్లను ప్రదర్శించారు. అలాగే ఆదరణ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేసి సంరక్షణ చర్యలు చేపట్టారు.గోశాలలో గోవులకు దాణా అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాతల (బ్లడ్ డోనర్స్) సంప్రదింపు వివరాలతో ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, అత్యధిక మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు స్కూల్ బ్యాగులను బహూకరించారు. ఈ బ్యాగులను దాతగా బండారు రమేష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో క్యాబినెట్ ట్రెజరర్ ఉప్పల వెంకటరమణ, ఆర్‌సి నరేందర్, జెర్సీ శివకృష్ణ, క్లబ్ అధ్యక్షుడు మంచికంటి సంతోష్ కుమార్, అంజలి దుర్గ, కార్యదర్శి పసునూరి సంపత్, సుమ, కోశాధికారి గొర్రె వెంకన్న, పి. నాగలక్ష్మి, క్లబ్ సభ్యులు ఇదుకుళ్ల భిక్షమయ్య, సంపత్, బండారు రమేష్, బండారు రాంబాబు, మంచికంటి



శ్రీనివాస్, కందగట్ల శ్రీనివాస్, బాశెట్టి శ్రీనివాస్, కర్నాటి రమాదేవి, గర్రె కళావతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సామాజిక సేవ, విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను సమన్వయం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ఆదరణ పొందింది.

# వాణి అక్క అతిథ్యానికి.. మంత్రి సీతక్క ఫిదా...

- **యాదగిరిగుట్టలో ఆసక్తికరంగా సాగిన మంత్రి సీతక్క పర్యటన**
- **స్వామివారిని దర్శించుకుని ఇందిరమ్మ ఇల్లు , స్కూల్ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి**
- **మంత్రి సీతక్కను ప్రత్యేకంగా తన ఇంటికి ఆహ్వానించిన యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత గౌడ్**
- **చైర్ పర్సన్ వాణీ భరత్ గౌడ్ ఆహ్వానం మేరకు వారి ఇంటికి చేరుకున్న మంత్రి, ప్రభుత్వ విప్, ఎంపీ తదితరులు**
- **తెలంగాణ సాంప్రదాయ వంటకాలను మంత్రి సీతక్కకు ప్రత్యేకంగా వడ్డించిన చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత గౌడ్ దంపతులు**
- **చైర్ పర్సన్ ఇచ్చిన ఆతిథ్యానికి, ఆప్యాయతకు ఆనందం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క**

**యాదగిరిగుట్ట , జూన్ 20 ( వెలుతురు న్యూస్ )**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) శనివారం యాదగిరిగుట్టలో చేసిన పర్యటన ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగింది . ప్రధానంగా ఆమె పర్యటన అనంతరం యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ప్రత్యేకంగా వారి ఇంటికి మంత్రి సీతక్కను ఆతిథ్యం స్వీకరించవలసిందిగా ఆహ్వానించారు. దీంతో వెంటనే అంగీకరించిన మంత్రి మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ఇంటికి చేరుకొని వారు వడ్డించిన తెలంగాణ సాంప్రదాయ వంటకాలను ఆరగించి వారి ఆతిథ్యానికి ఫిదా అయ్యారు. అంతకుముందు మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో ఆమె యాదగిరిగుట్టకు చేరుకోగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, కౌన్సిలర్లు అధికారులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుండి నేరుగా ఆమె యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆమెకు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆమె కొండ కిందికి చేరుకుని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ తదితరులతో కలిసి యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు . తమ ఇంటికి మంత్రి సీతక్క రావడంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేసి మంత్రి సీతక్కను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె పాత గుండ్లపల్లి ప్రాంతంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాల తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ మహిళలు మంత్రి సీతక్క పై



పూలవర్షం కురిపిస్తూ ఘనంగా ఆహ్వానించారు. అనంతరం యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ మంత్రిని వారి ఇంటికి ఆహ్వానించగా అక్కడి నుండి నేరుగా వారి ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ మంత్రి సీతక్క ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులను బాణాసంచా కాల్చి , వారిపై పూల వర్షం కురిపిస్తూ ఇంట్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ మంత్రి సీతక్కకు మొక్కను అందించి ఆహ్వానం పలికారు . అనంతరం వారి ఇంట్లో ప్రత్యేకంగా తయారు చేయించిన తెలంగాణ సాంప్రదాయ వంటకాలను మంత్రి సీతక్కకు ఆప్యాయంగా వడ్డించారు. రాగి ముద్ద , జొన్న సంకటి, మటన్ కర్రీ , మటన్ ఫ్రై , చికెన్ కర్రీ, చికెన్ ఫ్రై , మటన్ కీమా, బోటి , తలకాయ ఫ్రై, పచ్చి పులుసు, పప్పుచారు, పప్పు టమాట , వంకాయ పూర్ణం , దోసకాయ చట్నీ, టమాట పచ్చడి, ఆలుగడ్డ టమాటా కర్రీ, మిరపకాయ బజ్జీలు , అప్పడాలు , సల్లచారు , పెరుగన్నం , ప్రత్యేకంగా తయారు చేసిన స్వీట్స్ తదితర వంటకాలతో షడ్రసోపేతమైన తెలంగాణ సంప్రదాయ వంటకాలను మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి తదితరులకు స్వయంగా మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ కొసరి కొసరి వడ్డించారు. వారి ఆప్యాయతకు , వారి అతిథ్యానికి మంత్రి సీతక్క ఫిదా అయ్యారు. వారి ఆతిథ్యానికి సంతోషం వ్యక్తం చేస్తూ చైర్పర్సన్ దంపతులను అభినందించారు. అనంతరం చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ దంపతులు మంత్రి సీతక్కకు ప్రత్యేకంగా స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు . కాగా సీతక్క గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గుండ్లపల్లి భరత్ గౌడ్ ఇంటికి వచ్చారు. తిరిగి రాష్ట్ర మంత్రిగా రెండవసారి వారి ఇంటికి రావడం విశేషం . ఈ విషయాన్ని మున్సిపల్ చైర్పర్సన్ దంపతులు మంత్రి సీతక్కకు గుర్తు చేయగా ఆమె ఆనందం వ్యక్తం చేశారు . కాగా గతంలో గుండ్లపల్లి భరత్ గౌడ్ ఇంటికి మాజీ మంత్రి , అపర రాజకీయ చాణక్యుడు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి , మాజీమంత్రి జానారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి తదితర ప్రముఖులు గుండ్లపల్లి భరత్ గౌడ్ నివాసానికి పలు సందర్భాలలో వచ్చారు.

తరచుగా రాజకీయ, రాజకీయేతర ప్రముఖులు గుండ్లపల్లి వాణి భరత గౌడ్ ఇంటికి వస్తుండడంతో ఈ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంటుంది. శనివారం గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ఇంటికి మంత్రి సీతక్క రాకతో ఆ కాలనీలో సందడి వాతావరణం నెలకొంది . చుట్టుపక్కల వారు ఇంటి మిద్దెలపైకి చేరుకొని సీతక్కను చూసేందుకు పోటీపడ్డారు. ఇంటి మిద్దెలపై నుండి సీతక్కను ఫోటోలు తీస్తూ, చేతులు ఊపుతూ సీతక్క ను పలకరించారు. ఎమ్మెల్యేగా ఒకసారి , రాష్ట్ర మంత్రి అయిన తర్వాత రెండవసారి సీతక్క తమ నివాసానికి రావడం ఆనందంగా ఉందని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ తెలిపారు.

# రూ.67 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల ప్రారంభం

**కరీంనగర్ వెలుతురు జూన్ 20:**

కరీంనగర్ నగరపాలక సంస్థ 50వ డివిజన్‌లో రూ.67 లక్షల వ్యయంతో పూర్తిచేసిన నూతన సీసీ డ్రైన్ మరియు సీసీ రోడ్డు ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కరీంనగర్ నగర సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారి ప్రత్యేక చొరవతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద కరీంనగర్ నగరానికి రూ.840 కోట్ల అభివృద్ధి ప్రతిపాదనలు ఆమోదం పొందినట్లు వెల్లడించారు.గతంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ద్వారా దాదాపు రూ.1000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు నగరంలో చేపట్టినప్పటికీ, మరోసారి భారీ స్థాయిలో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ లభించడం కరీంనగర్ నగరానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిందన్నారు. ఈ నిధులతో నగర మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతం కానుందని పేర్కొన్నారు.రూ.840 కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌కు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను రాబోయే రెండు నెలల్లో సిద్ధం చేసి, అభివృద్ధి పనుల అమలుకు అవసరమైన ప్రతిపాదనలను శరవేగంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.కరీంనగర్ నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ భారీ స్థాయిలో నిధులు సమకూరుస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారికి నగర ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్



యాదగిరి సునీల్ రావు గారు, కార్పొరేటర్ ప్రవీణ్ రావు గారు, కార్పొరేటర్ బండ రమణారెడ్డి గారు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# 26వ డివిజన్ ఆదర్శనగర్‌లో రూ. 30.50 లక్షలతో సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన

**కరీంనగర్ వెలుతురు జూన్ 20:**



కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 26వ డివిజన్ ఆదర్శనగర్‌లో మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.30.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన అనంతరం స్థానిక ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ గారు, కో-ఆప్షన్ సభ్యురాలు చిగురు వెంకటమ్మ గారు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 53వ డివిజన్‌లో రూ.20 లక్షల సుడా నిధులతో సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన

**కరీంనగర్ వెలుతురు జూన్ 20:**





కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 53వ డివిజన్‌లో రూ.20 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నగర అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా సీసీ డ్రైన్ నిర్మాణ పనులను చేపడుతున్నామని పేర్కొన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు,53వ డివిజన్ కార్పొరేటర్ కొంపెల్లి శ్వేత రమన్ గారు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# జూన్ 25 నుంచి SIR ఇంటింటి ఓటర్ల సర్వే

**జహీరాబాద్‌లో BLOలకు ప్రత్యేక శిక్షణ...**



**జహీరాబాద్ వెలుతురు జూన్ 20:**

ఈ నెల 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ఇంటింటి ఓటర్ల సర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బూత్ లెవల్ అధికారులకు (BLOలు) ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు డా. తులసిరామ్ రాథోడ్, సంగమేశ్వర్‌లు SIR కార్యక్రమం లక్ష్యాలు, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, ఇంటింటి సర్వే నిర్వహణ, కొత్త ఓటర్ల నమోదు, వివరాల్లో మార్పులు, మరణించిన లేదా వేరే ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల వివరాల సేకరణ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.శిక్షణ కార్యక్రమాన్ని జహీరాబాద్ ఎంఆర్వో దశరథ్, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఆర్వో దశరథ్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి మూలాధారమని, ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని BLOలకు సూచించారు. సర్వే ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ సుకుమారి, ఆర్ఐ జాఫర్‌తో పాటు జహీరాబాద్ మండలం, పట్టణానికి చెందిన మొత్తం 113 మంది BLOలు, 11 మంది సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే ఇంటింటి ఓటర్ల సర్వేను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 162 కేసుల పరిష్కారం

- **రూ.84.89 లక్షల వసూళ్లు**
- **వివరాలు వెల్లడించిన మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవితాదేవి**

**జహీరాబాద్ వెలుతురు జూన్ 20:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. వివిధ కోర్టు విభాగాల్లో సివిల్, క్రిమినల్, బ్యాంకు పీఎల్‌సీ, సైబర్ క్రైమ్ తదితర కేసులు సామరస్యపూర్వకంగా పరిష్కారమయ్యాయి. మొత్తం 162 కేసులు పరిష్కారం కాగా, రూ.84,89,484 వసూళ్లు నమోదైనట్లు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవితాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.సీనియర్ సివిల్ కోర్టు విభాగంలో ఒక సివిల్ కేసు, 91 బ్యాంకు పీఎల్‌సీ కేసులు, 12 సైబర్ క్రైమ్ కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కేసుల ద్వారా రూ.84,30,084 వసూలైంది.అలాగే ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు విభాగంలో రెండు సివిల్ కేసులు, ఏడు క్రిమినల్ కాంపౌండ్ కేసులు, 20 అడ్మిషన్ కేసులు పరిష్కారమై రూ.20 వేల జరిమానా వసూలైంది.ఇక అదనపు కోర్టు విభాగంలో 19 క్రిమినల్ కాంపౌండ్ కేసులు, 10 అడ్మిషన్ కేసులు పరిష్కారమై రూ.59,400 వసూలైనట్లు తెలిపారు.ప్రజలు కోర్టు వివాదాలను సామరస్యపూర్వకంగా, తక్కువ సమయంలో, తక్కువ వ్యయంతో పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్‌లు ఉత్తమ వేదికగా నిలుస్తున్నాయని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవితాదేవి పేర్కొన్నారు.



# మంత్రి వివేక్ వెంకటస్వామి గారితో కలిసి రామ చంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిని పరిశీలించిన కాట శ్రీనివాస్ గౌడ్

**రామచంద్రాపురం వెలుతురు జూన్ 20:**





పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మంత్రితో కలిసి పాల్గొన్నారు.ఆసుపత్రిలో పేషంట్స్ కు అందుతున్న వైద్య సేవలు, చికిత్సా విధానం, మౌలిక వసతులు, పారిశుద్ధ్య పరిస్థితులు మరియు సిబ్బంది పనితీరును మంత్రి వివేక్ వెంకటస్వామి, కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి పరిశీలించారు. పేషంట్స్ తో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పేషంట్స్ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# విద్యుత్ స్తంభాల మార్పిడికి చర్యలు చేపట్టాలి

- **జిల్లా విద్యుత్ అధికారికి ఎమ్మెల్యే మాణిక్‌రావు వినతి**

**జహీరాబాద్ వెలుతురు జూన్ 20:**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని టీజీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు శనివారం కలిసి నియోజకవర్గంలోని విద్యుత్ స్తంభాల మార్పిడి, విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాస్తాపూర్-కుప్పానగర్ రహదారి కిలోమీటర్ 12/6 నుంచి 14/6 వరకు సీఆర్ఎఫ్ నిధులతో చేపడుతున్న రహదారి అభివృద్ధి పనుల పరిధిలో పలు విద్యుత్ స్తంభాలు రోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా



మారాయని తెలిపారు. ఈ పనులకు జి.ఓ.ఆర్.టి. నెం.136, తేదీ 28-04-2022 ద్వారా నిధులు మంజూరై, 2023లో మెసర్స్ బాలాజీ హాట్ మిక్స్ కంపెనీకి పనులు అప్పగించగా ప్రస్తుతం ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.విద్యుత్ స్తంభాల మార్పిడి కోసం ఝరాసంగం మండల టీజీఎస్పీడీసీఎల్ అధికారులు రూ.88.47 లక్షల అంచనా వ్యయంతో నివేదిక సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు స్తంభాల మార్పిడి చేపట్టలేదని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. అధికంగా ఉన్న అంచనా వ్యయాన్ని పునఃపరిశీలించి, సాధ్యమైనంత మేరకు సవరించి త్వరితగతిన పనులు చేపట్టాలని అధికారులను కోరారు.అదే విధంగా, ఇటీవల కొత్తూరు-బి గ్రామ పర్యటనలో గ్రామస్తులు విద్యుత్ ఐరన్ స్తంభాల సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వర్షాకాలంలో ఐరన్ స్తంభాల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున వాటిని వెంటనే మార్చి ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే మాణిక్‌రావు కోరారు.

# ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సెంటర్‌లో కాపర్, అల్యూమినియం వైర్ల చోరీ...ముగ్గురు అరెస్ట్

- **వివరాలు వెల్లడించిన జహీరాబాద్ టౌన్ ఎస్ఐ ఎన్. లవకుమార్**

**జహీరాబాద్ వెలుతురు జూన్ 20:**



జహీరాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సెంటర్‌లో చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, చోరీకి గురైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.ఈ నెల 13వ తేదీ రాత్రి ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ గదికి రంధ్రం చేసి అందులో ఉన్న సుమారు 120 కిలోల కాపర్ వైర్, 350 కిలోల అల్యూమినియం వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు జహీరాబాద్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు జరిపిన పోలీసులు, జూన్ 19 రాత్రి జహీరాబాద్ ఆర్టీఓ చెక్‌పోస్ట్ వద్ద ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు బాలికలు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన సొత్తును స్వాధీనం చేసుకుని, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు జహీరాబాద్ టౌన్ ఎస్ఐ ఎన్. లవకుమార్ తెలిపారు.

# మోడీ 12 ఏళ్ల పాలనలోఅనేక సంక్షేమ ఫలాలు..

- **ఓబిసిల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్రం అడుగులు**
- **బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ వెలుతురు జూన్ 20:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా పేద, మధ్యతరగతి , బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక అద్భుతమైన పథకాలను అమలు చేస్తోందని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలన పూర్తయిన సందర్భాన్ని, పురస్కరించుకొని, జన్ కళ్యాణ్ ప్రోగ్రాంలో భాగంగా బిజెపి ఓబీసీ మోర్చా మానకొండూరు అసెంబ్లీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విశ్వకర్మ యోజన లబ్ధిదారులతో శనివారం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ లో గల శ్రీ తపాల లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో సమావేశం,మేధావులతో సదస్సు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ఓబిసి వర్గాల పాత్రను గుర్తించిన కేంద్రం, వారి ఆర్థిక, సామాజిక సాధికారత కోసం అనేక ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "పీఎం విశ్వకర్మ యోజన" కులవృత్తులకు కొత్త జీవం పోసిందన్నారు. సంప్రదాయ చేతివృత్తులు చేసుకునే విశ్వకర్మ వర్గాల వారికి



ఈ పథకం ఒక వరం లాంటిదన్నారు. కులవృత్తుల వారిని ప్రోత్సహించడానికి కేంద్రం రూ. లక్షల కొద్దీ రుణాలను అతి తక్కువ వడ్డీకే అందిస్తోందని తెలిపారు. కేవలం ఆర్థిక సహాయమే కాకుండా, శిక్షణ, ఆధునిక పనిముట్లు, మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడం ద్వారా వృత్తి కళాకారులను స్వయం సమృద్ధివంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంగా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఓబిసిల సాధికారతకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు.మోడీ సర్కారు అమలు చేస్తున్న పథకాలు కుల, మతాలకతీతంగా ప్రతి అర్హుడికి అందుతున్నాయని చెప్పారు. భారత్‌ను 'వికసిత్ భారత్'గా మార్చే క్రమంలో ఓబిసిల భాగస్వామ్యం కీలకమని, ఆ దిశగా కేంద్రం ఓబిసి రిజర్వేషన్లు, స్కాలర్‌షిప్‌లు, స్వయం ఉపాధి పథకాలను పటిష్టంగా అమలు చేస్తోందని గుర్తు చేశారు.గత పాలకుల విధానాలకు భిన్నంగా, నేడు ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే చేరుతోందని, అవినీతికి ఆస్కారం లేని పారదర్శక పాలనను మోడీ అందిస్తున్నారని ఆయన ఉద్ఘాటించారు.2047 నాటికి భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దే లక్ష్యంగా 12 ఏళ్ల మోడీ ప్రభుత్వ పాలన కొనసాగిందన్నారు.మోడీ పాలనలో భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ నిరంతరం శ్రమిస్తున్నారని, ఆ లక్ష్య సాధనలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రబారి రంగు భాస్కరాచారి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, పుప్పాల రఘు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బెజ్జంకి మండల బిజెపి అధ్యక్షులు కోలిపాక రాజు ,అప్పని తిరుపతి, ఎర్రోజు లక్ష్మణ్, ఇంగ్లీ ప్రభాకర్, మార్కొండ రమేష్ , ఓబిసి మోర్చా మండల కన్వీనర్లు దురశేటి రమేష్, నూనె అంజి, అంబటి స్వామి, అంబటి స్వామి గుంటి మహేష్ ,నూనె అంజి, వంగల ఆంజనేయులు, ఉషా కోయిల రమేష్ అశ్విన్ తేజ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కుటుంబ సభ్యులు





**బీరంగూడ వెలుతురు జూన్ 20:**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి తన సతీమణి, కుమారుడు ఎంపీ వంశీకృష్ణతో కలిసి కుటుంబ సమేతంగా సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య మంత్రి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేసి, తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సన్మానించారు.మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దంపతులు, కుమారుడు ఎంపీ వంశీకృష్ణతో పాటు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, వారి సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఆషాఢ మాసం తొలి బోనాల జాతర ఏర్పాట్లకు శ్రీకారం

- మట్టికుండ బోనాల ప్రాధాన్యతపై అవగాహన

**హైదరాబాద్, జూన్ 20 (వెలుతురు):**

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (TRKS) ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారి కుమ్మర్ల తొలి బోనాల జాతర ఏర్పాట్లలో భాగంగా హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్ బండ్ జగదీష్ మందిర్ టెంపుల్ ఆవరణలో సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంత్ రావు సూచనల మేరకు జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2026 జూలై 16న జరగనున్న బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం నూతన ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన ఉత్సవ కమిటీ:

ఆడాల గణేష్ – ఉత్సవ కమిటీ కన్వీనర్

మల్లెల ఉషారాణి – మహిళా ఉత్సవ కమిటీ కన్వీనర్



సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బోనాల ఉత్సవాల్లో ఆషాఢ మాసం తొలి బోనం లోయర్ ట్యాంక్ బండ్ ప్రాంతంలోనే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగలో మట్టికుండకు విశిష్ట స్థానం ఉందని, అమ్మవారికి మట్టికుండలో సమర్పించే బోనమే సంప్రదాయబద్ధమైనదని తెలిపారు.కుమ్మరి వృత్తి పరిరక్షణతో పాటు మట్టికుండల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. బోనాల ఉత్సవాల్లో మట్టికుండల వినియోగం పెరగడం ద్వారా సంప్రదాయం కొనసాగడంతో పాటు వేలాది మంది కుమ్మరి వృత్తిదారులకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుమ్మరులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే లక్ష్యంతో ఈ బోనాల జాతరను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమాజ ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఈ జాతర దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర సలహాదారులు ఈ.ఎన్. అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములకోల్ వీరేశం, రాష్ట్ర కార్యదర్శి నాగపూరి నగేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జిల్లెల్ల శంకరయ్య, రాష్ట్ర ఉద్యోగ విభాగం అధ్యక్షులు కె. శ్యామ్, రాష్ట్ర వృత్తిదారుల విభాగం అధ్యక్షులు గుండాల గోవర్ధన్, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు ఎగిరిశెట్టి వీరన్న, నిమ్మలూరి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు రేపాక రాంబాబు, మాజీ కన్వీనర్ రామన్ కోల్ ప్రభాకర్, మాజీ మహిళా కన్వీనర్ రాదారపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో హాజరైన కుమ్మర సంఘం నాయకులు, మహిళలు, కులస్తులు నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ జాతర విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# ప్రజా ఉద్యమంలా మొక్కలు నాటాలి, నాటిన మొక్కలను సంరక్షించాలి: మంత్రి జూపల్లి

- ఘనంగా వనమహోత్సవం
- మొక్కలు నాటిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్, వెలుతురు జూన్ 20:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవాన్ని ప్రజా ఉద్యమంలా చేపట్టాలని, మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఇందిరా మహిళా శక్తి భవనం సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అంతకుముందు వనమహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులను ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ప్రతీ ఒక్కరూ ఒక మొక్క నాటాలని, నాటిన ప్రతి మొక్కను సొంత కుటుంబ సభ్యుడిలా చూసుకోవాలని సూచించారు. అప్పుడే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుంది. దేశంలోనే పచ్చదనం పెంపులో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది అని పేర్కొన్నారు. ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా 35 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.






# బండి భగీరథ్‌కు తాత్కాలిక బెయిల్

- చర్లపల్లి జైలు నుంచి విడుదల
- పోక్సో కేసులో బెయిల్ మంజూరు
- వారంపాటు తాత్కాలిక ఉపశమనం
- మే 16న అరెస్టు చేసిన పోలీసులు
- చర్లపల్లి జైలు నుంచి విడుదల
- జూన్ 28 వరకు బెయిల్
- మేడ్చల్ కోర్టు కీలక ఉత్తర్వులు
- నెలరోజుల తర్వాత విడుదల
- పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్టు రిమాండ్ అనంతరం బెయిల్
- కోర్టు ఆదేశాలతో విడుదల

**మేడ్చల్ వెలుతురు జూన్ 20:**



పోక్సో కేసులో అరెస్టై చర్లపల్లి జైలులో రిమాండ్‌లో ఉన్న బండి భగీరథ్‌కు మేడ్చల్–మల్కాజిగిరి కోర్టు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు కోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం ఆయన చర్లపల్లి కేంద్ర కారాగారం నుంచి విడుదలయ్యారు.పేట్ బషీరాబాద్ పోలీసులు పోక్సో కేసులో బండి భగీరథ్‌ను మే 16న అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనకు రిమాండ్ విధించింది. అప్పటి నుంచి దాదాపు నెలరోజుల పాటు ఆయన చర్లపల్లి జైలులోనే ఉన్నారు.బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన మేడ్చల్–మల్కాజిగిరి కోర్టు ఈ నెల 28 వరకు తాత్కాలిక బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు నిర్దేశించిన షరతులకు లోబడి బెయిల్‌ను మంజూరు చేసినట్లు న్యాయస్థానం పేర్కొంది.కోర్టు ఉత్తర్వులు జైలు అధికారులకు అందిన అనంతరం అవసరమైన ప్రక్రియ పూర్తి చేసి శనివారం మధ్యాహ్నం బండి భగీరథ్‌ను విడుదల చేశారు. పోక్సో కేసు దర్యాప్తు కొనసాగుతుండగా, తదుపరి విచారణ కోర్టు నిర్ణయించిన తేదీల ప్రకారం కొనసాగనుంది.

# కుంభమేళా మోనాలిసాకు భద్రత కల్పించండి.. కేరళ హైకోర్టు ఆదేశం

- రాష్ట్ర ప్రభుత్వానికి కేరళ హైకోర్టు కీలక ఆదేశాలు
- రిట్ పిటిషన్ పరిష్కారం వరకు రక్షణ కల్పించాలని సూచన
- కిడ్నాప్, పోక్సో కేసుల నేపథ్యంలో ప్రాణహాని ఉందన్న మోనాలిసా
- భర్త ఫర్మాన్ ఖాన్‌కు ఇప్పటికే ట్రాన్సిట్ బెయిల్ మంజూరు
- తదుపరి విచారణను జులై 10కు వాయిదా వేసిన ధర్మాసనం

**కేరళ వెలుతురు జూన్ 20:**



జాతీయ స్థాయిలో వైరల్‌గా మారిన కుంభమేళా మోనాలిసాకు కేరళ హైకోర్టు ఊరటనిచ్చింది. ఆమెకు తగిన భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో మధ్యప్రదేశ్‌లో నమోదైన కిడ్నాప్, పోక్సో కేసుల నేపథ్యంలో తనకు ప్రాణహాని ఉందంటూ మోనాలిసా దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. కేసు తుది పరిష్కారం అయ్యే వరకు ఆమెకు రక్షణ కల్పించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను జులై 10కు వాయిదా వేసింది.ఈ నెల ప్రారంభంలో ఇదే కేసుకు సంబంధించి మరో ధర్మాసనం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కిడ్నాప్ కేసులో ముందస్తు బెయిల్ కోసం మధ్యప్రదేశ్‌లోని సంబంధిత కోర్టును ఆశ్రయించేందుకు వీలుగా మోనాలిసా భర్త ఫర్మాన్ ఖాన్‌కు నెల రోజుల పాటు ట్రాన్సిట్ బెయిల్ మంజూరు చేసింది.మధ్యప్రదేశ్‌కు చెందిన మోనాలిసాకు మహారాష్ట్రకు చెందిన ఫర్మాన్ ఖాన్‌తో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. దాదాపు ఎనిమిది నెలల పాటు ప్రేమించుకున్న వీరిద్దరూ అనంతరం కేరళలోని తిరువనంతపురంలో ఓ ఆలయంలో వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం కేరళలో నివాసం ఉంటున్నారు.అయితే, మోనాలిసా మైనర్ అని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఫిర్యాదు చేయడంతో ఫర్మాన్ ఖాన్‌పై మధ్యప్రదేశ్ పోలీసులు కిడ్నాప్, పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసుల నేపథ్యంలో తమ ప్రాణాలకు ముప్పు ఉందని మోనాలిసా కోర్టును ఆశ్రయించగా, ఆమెకు రక్షణ కల్పించాలని కేరళ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ కార్యక్రమాలను అభినందించిన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**హైదరాబాద్, వెలుతురు జూన్ 20, 2026:**



శనివారం రోజున హైదరాబాద్‌లో జరిగిన సౌత్ ఇండియా సీఎస్ఆర్ సదస్సు 2026 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ శ్రీ ఎం. వి. గోనా రెడ్డి గారు గౌరవనీయ తెలంగాణ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీ గోనా రెడ్డి గారు స్పీకర్ గారికి ప్రతీక్ ఫౌండేషన్ మ్యాగజైన్, ఫౌండేషన్ లోగోతో కూడిన క్లాత్ బ్యాగ్, మరియు చేనేత కాటన్ శాలువాను బహూకరించారు. అలాగే నల్లగొండ జిల్లా బొట్టుగూడలో నూతనంగా నిర్మించిన "కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక & ఉన్నత పాఠశాల" ఫోటోలను అందజేశారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం, ఆరోగ్య రంగం మరియు మహిళా సాధికారత రంగాల్లో చేపడుతున్న సేవా కార్యక్రమాలను శ్రీ గోనా రెడ్డి గారు స్పీకర్ గారికి వివరించారు.ఫౌండేషన్ కార్యకలాపాలను విన్న అనంతరం శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు. త్వరలో నల్లగొండకు వచ్చి, బొట్టుగూడలో నూతనంగా నిర్మించిన పాఠశాలను సందర్శించాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# నరహరిరావు లాకర్‌లో రూ.1.5 కోట్ల నగదు ఏసీబీ దర్యాప్తులో కొత్త విషయాలు

- శాలిబండ బ్యాంకు లాకర్లు తెరిచిన ఏసీబీ
- లాకర్‌లో రూ.1.5 కోట్ల నగదు స్వాధీనం
- ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో దర్యాప్తు వేగం

**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**



తెలంగాణ 'సర్వే, సెటిల్‌మెంట్, భూ రికార్డులు' మల్టీజోన్–2 ఉపసంచాలకుడు సుంకరి నరహరిరావుపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని శాలిబండ ప్రాంతంలోని ఓ బ్యాంకులో ఉన్న ఆయన లాకర్లను అధికారులు తెరిచి తనిఖీలు నిర్వహించారు.ఈ సోదాల్లో లాకర్‌లో రూ.1.5 కోట్ల నగదు లభ్యమైనట్లు అధికారులు గుర్తించారు. లాకర్‌లోని నగదును స్వాధీనం చేసుకుని, దానికి సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఈ నగదు మూలాలపై కూడా ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు.ఇటీవల హైదరాబాద్ పాతబస్తీలోని ఛత్రినాకలో ఉన్న నరహరిరావు నివాసంలో నిర్వహించిన సోదాల్లో కట్టలు కట్టలుగా భారీ మొత్తంలో నగదు బయటపడిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే ఆయనను ఏసీబీ అధికారులు అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, రిమాండ్ విధించారు. ప్రస్తుతం నరహరిరావు చంచల్‌గూడ జైలులో ఉండగా, ఆయనకు సంబంధించిన ఆస్తులు, బ్యాంకు ఖాతాలు, పెట్టుబడులపై ఏసీబీ అధికారులు మరింత లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు.

# నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి జూపల్లి కృష్ణారావు

- ప్రాజెక్ట్ పనుల పురోగతి, భూ సేకరణపై చర్చ

**నాగర్‌కర్నూల్ వెలుతురు జూన్ 20:**



నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో సాగు నీటి ప్రాజెక్టు పనుల పురోగతి, భూ సేకరణపై పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన సమీక్షా సమావేశం కొనసాగుతోంది.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేశ్‌రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# రాజ్ భవన్ రోడ్డులోని లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ ముందు గల రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సంపులు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**

సంపు లో ఉన్న సిల్ట్ తొలగించే పనులను పరిశీలించారు..ఇంజక్షన్ మోటార్ల పనితీరు అడిగి తెలుసుకున్నారు.ఒక్కో సంపు 7 లక్షల లీటర్ల ట్యాంకు రెండు సంపుల పనితీరు పరిశీలించారు.భారీ వర్షాలకు రాజ్ భవన్ లో గత వారం నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారని వాటర్ హార్వెస్టింగ్ పాయింట్ లో ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నగరంలో గత ఏడాది నిర్మించిన వాటర్ హార్వెస్టింగ్ సంపుల్లో వెంటనే సిల్ట్ తొలగించి మోటార్లు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

- మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటాచారి.

**మోత్కూరు, జూన్ 20,వెలుతురు న్యూస్:**



స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటాచారి ప్రభుత్వాన్ని కోరారు. స్వర్ణకారుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం మోత్కూరులో స్థానిక తహసీల్దార్‌కు స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తాసిల్దార్ కి విన్నవించారు. ఈ సందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ, స్వర్ణకార సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తమ ప్రధాన డిమాండ్ అని తెలిపారు. 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు రూ.5000 పెన్షన్ సదుపాయం కల్పించాలని, జీవో 272ను సవరణ చేసి, పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. దొంగ బంగారం కేసుల పేరుతో స్వర్ణకారులపై నమోద వుతున్న కేసులు, అరెస్టుల నుంచి రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం స్వర్ణకారుల జీవన పరిస్థితులు ఆందోళనకరంగా మారాయని, పెరుగుతున్న ధరలు, తగ్గుతున్న ఉపాధి అవకాశాల కారణంగా అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తున్న స్వర్ణకారులకు ప్రభుత్వ పరంగా ప్రత్యేక ప్రోత్సాహం, భరోసా అవసరమని అన్నారు.గత ప్రభుత్వాలు స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పలుమార్లు హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా స్వర్ణకారుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించి కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.స్వర్ణకారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న జిల్లా కలెక్టర్‌కు కూడా వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. అవసరమైతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మోత్కూర్ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లోజు శివకుమార్, ఉపాధ్యక్షుడు మోత్కూరు జగన్, సహాయ కార్యదర్శి కొల్లోజు సత్యనారాయణ, బోగోజు నరసింహ చారి, సజ్జనం నాగభూషణం, పెద్ది గారి శంకర్, చేపూరి నవీన్, చేపూరి అనిల్, ఆకవరం శ్రీనివాసులు, శివకోటి సురేష్, సజ్జనం మనోహర్ పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా 488 కేసులు పరిష్కారం



- కక్షిదారుల ఒప్పందంతో వివాదాలకు ముగింపు.

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 20:**

రామన్నపేట జ్యూరిస్డిక్షన్‌లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 488 కేసులు పరిష్కారం పొందాయి. రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్నకుమారి, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డి. సత్తయ్య సంయుక్తంగా కోర్టు హాళ్లలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా 2 సివిల్ కేసులు, 97 క్రిమినల్ కేసులు రాజీ ద్వారా పరిష్కరించబడ్డాయి. అదేవిధంగా బ్యాంకు, ప్రీ–లిటిగేషన్ మరియు ఇతర పిట్టి కేసులు కూడా కక్షిదారుల పరస్పర అంగీకారంతో పరిష్కారం పొందాయి. పిట్టి కేసులలో రామన్నపేట కోర్టు జ్యూరిస్డిక్షన్‌లో 378 కేసులు పరిష్కరించబడినట్లు న్యాయమూర్తులు తెలిపారు. రామన్నపేట జ్యూరిస్డిక్షన్‌కు సంబంధించిన రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగూడూరు.సంబంధించిన పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల కేసులను లోక్ అదాలత్ ద్వారా వేగవంతంగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించడం జరిగిందన్నారు. అలాగే బ్యాంకు ప్రీ–లిటిగేషన్ కేసుల ద్వారా మొత్తం రూ. 6,54,583/– వసూలు చేయబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, క్షణిక ఆవేశాలు లేదా పరిస్థితుల ప్రభావంతో ఏర్పడిన వివాదాలపై దీర్ఘకాలిక న్యాయపోరాటాలకు వెళ్లడం కంటే, లోక్ అదాలత్ అనే రాజీమార్గాన్ని వినియోగించుకుని పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోకుండా ప్రజలు లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్లు, వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, సంబంధిత అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- అర్హుడైన ఏ ఒక్క ఓటర్ కూడా ఓటు హక్కును కోల్పోకూడదు : తహసీల్దార్ పి. జ్యోతి

**మోత్కూరు, జూన్ 20 వెలుతురు న్యూస్:**



ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, బూత్ స్థాయి ఏజెంట్లు పూర్తి సహకారం అందించాలని మోత్కూరు తహసీల్దార్ పి. జ్యోతి కోరారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి రాజకీయ పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. శనివారం మోత్కూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆల్ పార్టీ నాయకులు, బీఎల్ఏలతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జ్యోతి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుండి జూలై 24 వరకు ఎన్నికల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి ధృవీకరిస్తారని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం, అర్హత లేని పేర్లను తొలగించడం ద్వారా ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో లేకుండా పోకూడదని అన్నారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు కావడానికి ముందుకు రావాలని, అలాగే చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, ఇతర మార్పులను సకాలంలో తెలియజేయాలని సూచించారు. మరణించినవారి పేర్లు లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను సంబంధిత అధికారులు, బీఎల్ఏలకు అందించడం ద్వారా ఓటరు జాబితా ప్రామాణికతను కాపాడవచ్చని తెలిపారు.ఎన్నికల ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా ప్రజాస్వామ్య బాధ్యతగా భావించి అందరూ సహకరించాలని, బీఎల్ఏలు ఎన్నికల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె స్పష్టం చేశారు.సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్ఏలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# బడిబాట మరియు బాలసభలో బాల సర్పంచ్ వినూత్న విజ్ఞాపన

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 20:**



బడిబాట లో భాగంగా నో బ్యాగ్ డే కార్యక్రమం లో తేదీ : 20/6/2026 శనివారం రామన్నపేట మండలం కుంకుడు పాముల ప్రాథమిక పాఠశాలలో పిటీఎం సమావేశం యోగా డే, గ్రీన్ హవర్,బాలసభ మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటారు, వివిధ యోగా కార్యక్రమాలు నిర్వహించారు. బాల సభ లో బాల సర్పంచ్ కార్తీక్ తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు వినూత్నంగా విజ్ఞాపన చేశారు. తమ పాఠ శాల ను కాపాడుకోవడం మన బాధ్యత అని బడి లేదంటే గ్రామ భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు దెబ్బ తింటుందని అందరు సహకరించి 5వ తరగతి లోపు పిల్లలను మన బడిలో నే చేర్పించాలని లేదంటే మన బడిని కోల్పోయే ప్రమాదముందని,మన బడిని మనమే నిలుపుకొందామని వినూత్నంగా విజ్ఞాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్వంచ హరికిషన్ , అంబటి ఉమా రాణి నర్సింహ, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ పునరుద్ధరణకు భాజపా వ్యతిరేకం కాదు: రామచందర్‌రావు

- బాధితులకు న్యాయం చేసిన తర్వాతే పనులు ప్రారంభించాలని డిమాండ్
- సింగరేణి స్కామ్ బయటపడుతుందనే కిషన్‌రెడ్డిని టార్గెట్ చేస్తున్నారని ఆరోపణ
- ప్రభుత్వ పాఠశాలలు, వర్సిటీల దుస్థితిపై మండిపడ్డ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**



మూసీ నది పునరుద్ధరణకు భారతీయ జనతా పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యతిరేకం కాదని, అయితే ప్రాజెక్టు వల్ల ప్రభావితమయ్యే బాధితులకు పూర్తి న్యాయం చేసిన తర్వాతే పనులు ప్రారంభించాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు డిమాండ్ చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ ఇప్పటికే అనుమతి ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.ప్రఖ్యాత పారిశ్రామికవేత్త ఫణికుమార్‌కు పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన అనంతరం మీడియాతో మాట్లాడిన రామచందర్‌రావు.. సింగరేణి స్కామ్ బయటపడుతుందనే భయంతోనే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీల్లో నెలకొన్న వర్గపోరే వాటి చీలికలకు కారణమని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ దయనీయంగా మారిందని ఆయన విమర్శించారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారని, ఇంకా అనేక పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించాలని సూచించారు.ప్రైవేటు పాఠశాలలపై ప్రజల ఆధారపడటం పెరుగుతుండగా, కేంద్రీయ విద్యాలయాలకు లభిస్తున్న ఆదరణ ప్రభుత్వ పాఠశాలలకు ఎందుకు దక్కడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మరిన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ.1,000 కోట్లు కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించినా, ఇప్పటికీ వర్సిటీల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని విమర్శించారు. హక్కుల కోసం మాట్లాడుతున్న ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లను సస్పెండ్ చేయడం దురదృష్టకరమని రామచందర్‌రావు ఆరోపించారు.

# గ్రామంలో సమస్యను పరిష్కరిస్తున్న సర్పంచ్ గర్దాస్ విక్రమ్

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 20:**



గ్రామం ఇంద్రపాలనగరం నాలుగు వవార్డ్ లో విధ్యుత్ వైర్లు కిందికి వేలాడుతూ కర్రల సాయంతో కరెంట్ వైరు కట్టుకున్న సమస్యను తన సర్పంచ్ ఎలక్షన్ ప్రచారం లో వారి ఇంటికి వెళ్ళినపుడు వారి సమస్యను గుర్తించిన సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ విధ్యుత్ స్థంభం నాటించి వారికి శాశ్వత పరిష్కారం చూపించారు. అలాగే మారెమ్మ గుడి వద్ద కూలిపోయిన విధ్యుత్ స్థంబానీ నాటించి ప్రజాసంబంధాలకు ఇబ్బంది కలుగకుండా ఒక్కొక్కటిగా ప్రజాసమస్యలు పరిష్కారం చేస్తున్నారు ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, నాలుగువ వార్డ్ సభ్యులు చిన్నలచ్చి శంకరమ్మ, ఇతర వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో మునుగోడు అగ్రస్థానంలో నిలవాలి: మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**మునుగోడు, జూన్ 20 (వెలుతురు):**



బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్), పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణను సమర్థవంతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు. సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామ స్థాయి నుంచి విస్తృతంగా చేపట్టాలని కోరారు.బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బీఎల్‌వోలు, బీఎల్ఏలు అనుసరించాల్సిన విధానాలు, ఓటర్ల ధ్రువీకరణకు అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడాలని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి మునుగోడును రాష్ట్రానికి ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు.డిజిటల్ మెంబర్‌షిప్ ద్వారా ప్రతి కార్యకర్తను పార్టీతో అనుసంధానం చేయడమే లక్ష్యమని పాల్వాయి స్రవంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జి గోపగోని వెంకటనారాయణ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం,మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 1104 యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 20:**



చౌటుప్పల్ డివిజన్లో జరిగిన తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల 1104 యూనియన్ సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్షులుగా అల్లె రమేష్ ప్రధాన కార్యదర్శిగా గంగుల సోమేశ్ రెడ్డి అదనపు కార్యదర్శిగా స్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ గా మేకల సురేష్ ట్రెజరర్ గా నోముల యాదయ్య ఏకగ్రీవ ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.యాదగిరి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతీయ కార్యదర్శి ఎస్ అమర్నాథ్ ఎమ్మార్టీ డివిజన్ అధ్యక్షులు సుధాకర్ మరియు చౌటుప్పల్ డివిజన్ యూనియన్ నాయకులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# రైతుల ఉసురు పోసుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- బి. ఆర్. ఎస్. పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్

**మోత్కూర్, జూన్ 20,వెలుతురు న్యూస్ :**



కేంద్రప్రభుత్వం నిబంధన ప్రకారమే వడ్లుకొనుగోలు చేస్తామని రాష్ట్రప్రభుత్వం తీర్మానం చేయడమంటే తెలంగాణ రైతులకు ద్రోహం చేయడమేనని మండలపార్టీ అధ్యక్షులు ఫోన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు తిపిరెడ్డి మేఘరెడ్డిలు,కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. గతంలో ఎన్నో సభలలో సి. యం. రేవంత్ రెడ్డి మీరు ఎన్ని పండిస్తే అన్నీ కొంటాం అని, 33 రకాల సన్నాలకు బోనస్ ఇస్తా అని ఇప్పుడు 7 రకాల సన్నలకే బోనస్ ఇస్తా అనడం రైతులను నమ్మక ద్రోహం చేయడమే అని అన్నారు. తెలంగాణ ప్రజలుTDP, BJP పార్టీలను ఆదరిస్తాలేరన్న అక్కసు కడుపులో పెట్టుకొని మోడీ, చంద్రబాబు ఆడుతున్న నాటకంలో భాగమే వడ్లపై ఈ కుట్ర అని తెలిపారు.రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను ఆపే ఆలోచన జరుగుతుంది అన్నారు. KCR ఉన్నప్పుడు అన్నివిధాలుగా సంతోషంతో ఉన్న తెలంగాణ రైతులను ఎందుకు ఈరోజు బజారున పడేస్తున్నారో ప్రజలు గమనించి కాంగ్రెస్ BJP పార్టీలను రానున్న ఎన్నికల్లో తగినగుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శీను, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్,సీనియర్ నాయకులు మర్రి అనిల్ కుమార్, నాయకులు మెండు చంద్రశేఖర్ రెడ్డి, దొండబోయిన మల్లేష్, బందెల శీను, కల్వల శోభన్ బాబు,పొన్నె బోయిన మచ్చగిరి, దాసరి నవీన్ దాసరి నరేష్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట లో నిర్వహిస్తున యోగా దినోత్సవం విజయవంతం చేయండి

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 20:**



నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రామన్నపేట జూనియర్ కళాశాలలో మార్నింగ్ 6 గంటల 30 నిమిషాలకు యోగ డే సెలబ్రేషన్స్ చేయడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమానికి రామన్న పేటలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని యోగ అనేది శరీర దృఢత్వాన్ని పెంపొందించడం మానసిక అస్థిరతను పోగొట్టడం లో గొప్ప సాధనగా దీన్ని భావించవచ్చు అలాంటి యోగాన్ని మన జీవన విధానంలో రోజువారి సాధనగా మలుచుకొని యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రేపు రామన్నపేట జూనియర్ కళాశాలలో నిర్వహించబోయే యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని కోరుతున్నాను.

# కిసాన్ సమ్మాన్ నిధితో రైతుల ఆదాయం పెరిగింది

- రైతులపై భారం పడకుండా ఎరువుల సబ్సిడీ పేరుతో రూ.12 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- ఎకరాకు రూ.18 వేలను కేంద్రం భరిస్తోంది
- ఇకపై ఎరువుల వాడకాన్ని తగ్గించండి
- ఎరువుల వాడకంవల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు
- ప్రక్రుతి వ్యవసాయంవైపు మళ్లండి
- ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహార ధాన్యాలను అందించండి
- మోదీ సర్కార్ కు మద్దతిచ్చి ఆశీర్వదించండి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- జమ్మికుంట కేవీకేలో 23వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి

**జమ్మికుంట వెలుతురు జూన్ 20:**

కిసాన్ సమ్మాన్ నిధి లబ్దిదారుల్లో 92 శాతం మంది రైతులు ఆ సొమ్మును సద్వినియోగం చేసుకుంటున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. తద్వారా రైతుల ఆదాయం పెరుగుతోందన్నారు. గ్యారంటీ లేని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాడుకునే పాలకులు ఉన్న నేటి రోజుల్లో అందుకు భిన్నంగా గత ఏడేళ్లుగా క్రమం తప్పకుండా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పైసలను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న ఘనత నరేంద్రమోదీ ప్రభుత్వానిదేనని చెప్పారు. శనివారం రోజున కరీంనగర్ జిల్లా జమ్మికుంట కేవీకేలో నిర్వహించిన 23వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా కిసాన్ సమ్మాన్ నిధిని రైతుల ఖాతాల్లో జమ చేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన ప్రసంగాన్ని వర్చువల్ ద్వారా తిలకించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే.గ్యారంటీ లేని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాడుకునే పాలకులు ఉన్న నేటి రోజుల్లో అందుకు భిన్నంగా గత ఏడేళ్లుగా క్రమం తప్పకుండా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పైసలను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న ఘనత నరేంద్రమోదీ ప్రభుత్వానిదే. 2019 ఫిబ్రవరి నుండి నేటి వరకు రైతుల ఖాతాల్లో రూ.5 లక్షల కోట్లకుపైగా జమ చేశారు. ఒక్క విడత కూడా లేట్ చేయలేదు. దేశవ్యాప్తంగా 9 కోట్ల 44 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. ఇయాళ 23వ విడత కింద .... 18 వేల 880 కోట్లు నిధులు విడుదలయ్యాయి. నీతి అయోగ్ లెక్కల అధ్యయనం ప్రకారం సకాలంలో ఈ పైసలను రిలీజ్ చేయడంవల్ల 92 శాతం మంది రైతులు కిసాన్ సమ్మాన్ పైసలను వ్యవసాయ అవసరాలకు అంటే... విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయడానికి ఖర్చు చేస్తున్నారని తేలింది. 85 శాతం మంది రైతులు తమ వ్యవసాయ ఆదాయం పెరిగిందని పేర్కొన్నారు. నిజానికి ఇంతకంటే ఏం కావాలి? రైతులకు ఇస్తున్న పైసలు తక్కువే కావొచ్చు... కాని కేంద్రం తనకున్న ఆర్థిక పరిమితుల మేరకు ఇస్తున్న సొమ్ము 92 శాతం వినియోగం అవుతుందంటే... ఇంతకంటే ఇంకేం కావాలి? 2014తో పోలిస్తే వ్యవసాయ బడ్జెట్ ను ఏకంగా 5 రెట్లు పెంచారు. 11 లక్షల కోట్ల రూపాయలతో వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధిని ఏర్పాటు చేశారు. ఈ ఏడాది బడ్జెట్ లో వ్యవసాయం, రైతుల సంక్షేమానికి 1 లక్షా 40 వేల 529 కోట్ల రూపాయలు కేటాయించినం. గత ఏడాదితో పోలిస్తే 5 శాతం కేటాయింపులు పెంచాం. కేంద్ర బడ్జెట్ 2026-27లో PM-KISAN కోసమే 60 వేల కోట్ల రూపాయలు కేటాయించారంటే అర్థం చేసుకోవాలి.25 కోట్ల మందికి భూసార పరీక్షల కార్డులను అందించారు. రైతుల రుణ పరిమితిని ఈ ఏడాది నుండి 5 లక్షల రూపాయలకు పెంచారు. పీఎం ఫసల్ బీమా



యోజన కింద బీమా కంపెనీల ద్వారా 1 లక్షా 75 వేల కోట్ల పరిహారాన్ని అందించారు. 7 కోట్ల 70 లక్షల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు అందించి 10 లక్షల కోట్ల రూపాయల క్రెడిట్ మద్దతు కల్పించారు. రైతు లక్ష రూపాయల లోన్ తీసుకుంటే... ఏడాదికి వడ్డీతో కలిపి 1 లక్షా 4 వేల చెల్లిస్తే చాలు. మన తెలంగాణలోనూ దాదాపు 40 లక్షల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులిచ్చి దాదాపు 50 వేల కోట్ల రుణాలను అందించగలిగాం. అంటే విత్తనాలు, ఎరువులు మొదలు వ్యవసాయ యంత్రాలు, పశుసంవర్ధక, పాడి, చేపల పెంపకం దాకా అవసరమైనప్పుడు ఈ కార్డును ఉపయోగించి రుణాలు పొందవచ్చు. ముఖ్యంగా రైతులకు కనీస మద్దతు ధరను యూపీఏ పాలనతో పోలిస్తే దాదాపు రెట్టింపు చేశారు. 25 కోట్ల మంది రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చారు. మన తెలంగాణలో 1 కోటి 10 లక్షల సాయిల్ హెల్త్ కార్డులు అందించారు. ఎరువుల సబ్సిడీ గురించి చెప్పాల్సిన పని లేదు. బహిరంగ మార్కెట్లో యూరియా బస్తా ధర 2400 నుండి 2700 దాకా ఉంటే సబ్సిడీపై 266 రూపాయలకే అందిస్తున్నారు. అంటే 2200 నుండి 2400 దాకా సబ్సిడీ భరిస్తున్నారు. అట్లాగే డీఏపీ 4 వేల రూపాయలకుపైగా ఉంటే 1360 రూపాయలకే అందిస్తూ 2 300లకు పైగా సబ్సిడీ భరిస్తున్నారు. యూరియా, డీఏపీ, పొటాషియం ఏటా ఒక్కో ఎకరానికి 18 వేల రూపాయలను రైతుకు ఆదా చేస్తున్నారు. ఒక్క ఎరువుల సబ్సీడీ పేరుతోనే మోదీ ప్రభుత్వం 12 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు.ఎరువుల వాడకంతో పండించిన ఆహార ధాన్యాలను తింటున్న ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఎరువుల వాడకంతో పంట దిగుబడివ పెరగడం ద్వారా వచ్చిన ఆదాయాన్ని మళ్లీ రోగాల పేరుతో ఆసుపత్రుల ఖర్చులకే పోతున్నాయనే విషయాన్ని గుర్తించాలి. ఇకపై ప్రజల శ్రేయస్సు ద్రుష్ట్యా ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాల్సిన అవసరం ఉంది. ప్రధాని మోదీ పిలుపు మేరకు రైతులంతా ప్రకుతి వ్యవసాయంవైపు మళ్లాలి. ప్రక్రతి వ్యవసాయం మళ్లితే తొలి పంట ఆదాయం రాకపోయినా, ఆ తరువాత వేసే పంటలన్నీ లాభదాయకంగా మారతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం ప్రజాసమస్యలను పరిస్కరించడమే బి అర్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

- బిఅర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి

**మంచాల వెలుతురు జూన్ 20:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బి అర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవ కార్యక్రమాల్లో భాగంగా గత కొన్నిరోజుల క్రితం బి అర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామిరెడ్డి ఆ రుట్ల గ్రామానికి వచ్చినప్పుడు గ్రామసర్పంచ్ వార్డు సభ్యుల కోరిక మేరకు వికలాంగుల భవనం డ్వాక్రా సంఘం భవనం ప్రాంగణాలలో మూత్రశాలలు నిర్మాణం మరియు గ్రామపంచాయతీకి మంచినీటి బోరు వేయించమని కోరగా వెంటనే స్పందించిన బి అర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి రెండో ఆలోచన చేయకుండా అడిగిందే తడువుగా మీరు అడిగినవన్నీ చేయి స్తానని మాట ఇచ్చి బోర్ వేయించడం జరిగింది మరియు మూత్రశాలలా నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేయడం జరిగింది ఈకార్య క్రమంలో ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శోభా కుమార్ వా ర్డు సభ్యులు రావుల జంగయ్య, లాలగారి మణెమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసిం హ గౌడ్ బిఅర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు పున్నం రాము గ్రామపెద్దలు మోర్రి ఐలయ్య నూతన గం టి శేఖర్ బర్మల వెంకటేష్ పోలమోని శ్రీకాంత్ ముదిరాజ్ షాకీర్ వలపు జంగయ్య బాహుబలి శివ రావుల మహేష్ నాగరాజు అంజద్ అంతటి దశరథ నుకం జంగయ్య తదితరులు పాల్గొన్నారు





# అన్నదాతలకు శుభవార్త..
# ఖాతాల్లోకి రూ.7 వేల జమ

- పీఎం కిసాన్—అన్నదాత సుఖీభవ నిధుల విడుదల.. రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ
- అన్నదాతలకు శుభవార్త.. 46.85 లక్షల రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం
- చంద్రబాబు బటన్ నొక్కగానే రైతుల ఖాతాల్లోకి నిధులు
- ఖరీఫ్ సీజన్‌కు పెట్టుబడి భారం తగ్గించే కీలక అడుగు
- రూ.3,125 కోట్ల సాయం.. రైతులకు కూటమి ప్రభుత్వ మద్దతు
- సూపర్ సిక్స్ హామీలో మరో ముందడుగు.. అన్నదాతలకు లబ్ధి
- భూ యజమానులు, గిరిజన రైతులకు సమానంగా సాయం
- అన్నదాత సుఖీభవతో వ్యవసాయానికి ఊతం
- రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: సీఎం చంద్రబాబు
- వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు సీఎం శంకుస్థాపన

**చిలకలూరిపేట (పల్నాడు), వెలుతురు జూన్ 20:**

రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి భారం తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ' పథకం కింద తొలి విడత నిధులు విడుదలయ్యాయి. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బటన్ నొక్కి 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలు లబ్ధి పొందగా, అందులో 45,69,817 మంది భూ యజమాని రైతులు, 1,16,021 మంది అటవీ హక్కుల చట్టం కింద సాగు చేస్తున్న గిరిజన రైతులు ఉన్నారు. తొలి విడతలో ఒక్కో రైతు కుటుంబానికి రూ.7 వేల చొప్పున మొత్తం రూ.3,125.47 కోట్లు నేరుగా ఖాతాల్లో జమయ్యాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.782.55 కోట్లు సమకూర్చింది. ఏడాదికి రైతు కుటుంబానికి మొత్తం రూ.20 వేల ఆర్థిక సహాయం మూడు విడతల్లో అందించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సభలో సీఎం వ్యవసాయ, ఉద్యాన శాఖల ప్రదర్శన స్టాళ్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రాసెసింగ్ యూనిట్లు, వర్మీ కంపోస్టు తయారీ విధానాలు, ఆయిల్ పామ్ మిషన్ వంటి అంశాలపై ఆరా తీశారు. అనంతరం స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కడప, కర్నూలు జిల్లాల్లో నిర్మించనున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు శంకుస్థాపన చేశారు. ఈ ప్లాంట్లు 2026 డిసెంబరు నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న ప్రత్యక్ష ప్రసారాన్ని సీఎం, రైతులతో కలిసి వీక్షించారు. సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావుతో పాటు పలువురు అధికారులు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.







# "యోగానే నా విజయ రహస్యం"



## యువ యోగా ఛాంపియన్ పోలగోని గౌతమ్ గౌడ్




**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూన్ 20:**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తున్న యువ క్రీడాకారుడు పోలగోని గౌతమ్ గౌడ్ తన అనుభవాలను పంచుకున్నారు. పెద్ద అంబర్‌పేట్ సూర్యవంశీ గార్డెన్ సిటీ కాలనీలో నివసిస్తున్న పోలగోని హరిత – భాస్కర్ గౌడ్ దంపతుల కుమారుడు గౌతమ్ ప్రస్తుతం రమాదేవి పబ్లిక్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు.ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన CISCE యోగా పోటీలు 2026–27 జోనల్ స్థాయి పోటీలలో ఆర్టిస్టిక్ పెయిర్ మరియు ట్రెడిషనల్ యోగాసన విభాగాల్లో రెండు స్వర్ణ పతకాలు సాధించి రీజనల్ స్థాయికి ఎంపికయ్యాడు."చిన్నప్పటి నుంచే యోగా పట్ల ఆసక్తి ఉండేది. గత రెండు సంవత్సరాలుగా స్కూల్‌లోనూ, ఉదయం-సాయంత్రం వేళల్లో హయత్‌నగర్‌లోని మోక్ష యోగా అకాడమీలోనూ క్రమం తప్పకుండా సాధన చేస్తున్నాను. యోగా నా జీవితంలో ఒక భాగంగా మారిపోయింది" అని గౌతమ్ తెలిపారు.చదువు, యోగా రెండింటినీ సమన్వయం చేయడం గురించి అడగగా, "సమయపాలనతో ప్రతిదీ సాధ్యమే. ఉదయం యోగా సాధన, పాఠశాల విద్య, సాయంత్రం ప్రాక్టీస్ ఇలా ప్రతిరోజూ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతాను. క్రమశిక్షణ ఉంటే చదువులోనూ, క్రీడల్లోనూ విజయాలు సాధించవచ్చు" అని చెప్పారు.తన గత విజయాలను గుర్తు చేసుకుంటూ, "CISCE 2025–26 పోటీలలో జోనల్, రాష్ట్ర స్థాయిలలో స్వర్ణ పతకాలు సాధించాను. కలకత్తాలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో దేశవ్యాప్తంగా 5వ స్థానం పొందాను. UYSF వరల్డ్ కప్‌లో అండర్-15 విభాగంలో స్వర్ణ పతకం గెలుచుకోవడం నా జీవితంలో మరపురాని అనుభవం" అని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సీఎం కప్ పోటీలలో మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో స్వర్ణ పతకాలు సాధించడం తనకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని తెలిపారు.తన విజయానికి కారణమైన వారిని ప్రస్తావిస్తూ, "నా తల్లిదండ్రులు హరిత గారు భాస్కర్ గౌడ్ గారు, యోగ గురువు శ్రీ నరేష్ గారు, మోక్ష యోగా అకాడమీ శిక్షకులు, రమాదేవి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కమర్ సుల్తానా గారు మరియు ఉపాధ్యాయుల సహకారం లేకపోతే ఈ స్థాయికి చేరుకోలేకపోయేవాడిని" అని కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్ లక్ష్యాల గురించి మాట్లాడుతూ, "అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి ప్రపంచ వేదికపై భారత జెండాను ఎగుర వేయడం నా కల" అని చెప్పారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సందేశం ఇస్తూ, "యోగాను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగం చేసుకోవాలి. యోగా ఆరోగ్యాన్ని, ఏకాగ్రతను, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. కష్టపడి సాధన చేస్తే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చు" అని పేర్కొన్నారు."యోగాతో ఆరోగ్యం – యోగాతో విజయం" అనే సందేశంతో తన మాటలను ముగించారు.





# పరేడ్ మైదానంలో ఘనంగా యోగా దినోత్సవం భారీగా పాల్గొన్న ప్రజలు







## సికింద్రాబాద్‌లో భారీగా యోగా కార్యక్రమం



- ప్రముఖులతో కలిసి యోగా సాధన
- భారీగా తరలివచ్చిన ప్రజలు, విద్యార్థులు
- యోగాతో ఆరోగ్యానికి మేలు: కిషన్‌రెడ్డి
- ఏటా యోగా నిర్వహిస్తున్న కేంద్రం
- పాల్గొన్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- వెంకయ్య, ఈటలతో కలిసి యోగా
- నవీన్, డింపుల్ ప్రత్యేక ఆకర్షణ
- స్వచ్ఛంద సంస్థల ఉత్సాహభరిత భాగస్వామ్యం
- ఆరోగ్యకర జీవనానికి యోగా అవసరం

**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానం యోగా సాధకులతో కిక్కిరిసిపోయింది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని యోగా ఆసనాలు వేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగానే ఉత్తమ మార్గమనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ఎంపీలు ఈటల రాజేందర్, కె. లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు పాల్గొన్నారు. వీరితో పాటు సినీ నటులు నవీన్ పోలిశెట్టి, డింపుల్ హయాతి కూడా యోగా సాధన చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.యోగాను ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా యోగా అందిస్తుందని పేర్కొన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప జీవన విధానమని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా అనేక రకాల జీవనశైలి వ్యాధులు, ఇతర రుగ్మతల బారిన పడకుండా ఉండవచ్చని చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో అవసరమని ఆయన అన్నారు.పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల సభ్యులు సామూహికంగా యోగా ఆసనాలు వేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యోగా పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.



## ఇటలీ ప్రధాని ధైర్యసాహసాలు భారత నాయకత్వానికి ఆదర్శం కావాలి: పి. ప్రసన్న కుమార్ శర్మ

**హైదరాబాద్ వెలుతురు జూన్ 20:**

ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ తన దేశ గౌరవాన్ని కాపాడేందుకు ప్రదర్శించిన ధైర్యసాహసాలు భారత నాయకత్వానికి ఆదర్శంగా నిలవాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ అన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఇటలీ ప్రధాని మెలోనీ ధీటుగా స్పందించడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని ఆయన పేర్కొన్నారు. తన దేశ గౌరవం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ఆమె వ్యవహరించిన తీరు ప్రశంసనీయమని అన్నారు.భారత పౌరులు విదేశాల్లో ప్రాణాలు కోల్పోయిన సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించిన తీరు ప్రజల్లో అనేక ప్రశ్నలకు తావిస్తున్నదని శర్మ విమర్శించారు. బాధిత కుటుంబాలకు సంఘీభావం ప్రకటించడం, వారి పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయడం వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రపంచ వేదికలపై దేశ గౌరవం, జాతీయ ప్రయోజనాల విషయంలో భారత నాయకత్వం మరింత దృఢంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలు, దేశ ప్రయోజనాలు, విదేశాల్లోని భారతీయుల భద్రత వంటి అంశాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా, నీట్ పరీక్షల నిర్వహణలో తలెత్తిన వివాదాలపై బాధ్యులపై చర్యలు తీసుకోవడం కంటే టెలిగ్రామ్ వంటి వేదికలపై నిషేధ చర్యలకు ప్రాధాన్యం ఇవ్వడం సరైన పరిష్కారం కాదని శర్మ అభిప్రాయపడ్డారు. అసలు తప్పిదాలకు కారణమైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రజల సమస్యలు, దేశ గౌరవం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరించాలని కోరుతూ, చిన్న దేశాల నాయకులు సైతం తమ జాతీయ ప్రయోజనాల కోసం ధైర్యంగా నిలబడుతున్న నేపథ్యంలో భారత నాయకత్వం కూడా అలాంటి వైఖరిని అవలంబించాలని పి. ప్రసన్న కుమార్ శర్మ పిలుపునిచ్చారు.ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ, తనను మరియు తన దేశాన్ని అవమానించారని భావించిన అంశంపై ట్రంప్‌కు గట్టిగా సమాధానం ఇచ్చారని ట్రంప్ ఒక సందర్భంలో మెలోనీ తనతో ఫోటో దిగేందుకు వేడుకున్నారని వ్యాఖ్యానించారట.దీనికి స్పందించిన మెలోనీ, “నేను గానీ, ఇటలీ గానీ ఎప్పుడూ ఎవరి వద్దా యాచించము” అని స్పష్టంగా చెప్పడం జరిగింది.అలాగే ఇటలీ విదేశాంగ మంత్రి తన అమెరికా పర్యటనను కూడా రద్దు చేసినట్లు పేర్కొంటున్నారు.దీంతో దేశ గౌరవం విషయంలో రాజీ పడకుండా, దేశాధినేత ధైర్యంగా నిలబడటం ఎంత ముఖ్యమో మెలోనీ చూపించారని ఆమె మద్దతుదారులు అభిప్రాయపడుతున్నారు.అంతేకాదు, ఇటలీ మొత్తం జనాభా కేవలం 6 కోట్లే అని కూడా ప్రస్తావిస్తున్నారు.ఇక మరోవైపు, 145 కోట్ల మంది భారతీయుల ప్రధానమంత్రి మాత్రం ట్రంప్ పట్ల అత్యంత స్నేహపూర్వక వైఖరి ప్రదర్శించారని తెలుస్తోంది .ట్రంప్‌ను పలుమార్లు “ఎక్సలెన్సీ” అని సంబోధించిన సందర్భంలో, దేశ గౌరవం అంశాన్ని ప్రస్తావించలేదని ఆయన విమర్శించారు. అలాగే, అమెరికా చర్యల వల్ల ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై ట్రంప్ విచారం వ్యక్తం చేయలేదని, క్షమాపణ కూడా చెప్పలేదని, ఆ సమయంలో భారత ప్రధాని స్పందించలేదని ఆరోపిస్తున్నారు.“మెలోడి” అంటూ ప్రచారం చేసుకోవడం కంటే, దేశ గౌరవాన్ని కాపాడే విషయంలో మెలోనీని చూసి నేర్చుకోవాలని సూచిస్తున్నారు.అయితే, మీరు ఆ ధైర్యం చూపలేకపోవచ్చు. ఎందుకంటే అమెరికా మీపై ఒత్తిడి తెస్తోందని, మిమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేస్తోందని ఆయన అన్నారు



## హర్మూజ్ జలసంధి మళ్లీ మూసివేత.. ఉద్రిక్తతకు కొత్త మలుపు

- అమెరికా-ఇరాన్ శాంతి చర్చల మధ్య కీలక నిర్ణయం
- హర్మూజ్ జలసంధి మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన
- లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులపై తీవ్ర ఆగ్రహం
- కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించారని ఆరోపణ
- ఇదే తమ తొలి ప్రతిస్పందన అని ఇరాన్ హెచ్చరిక
- నౌకలు జలసంధి వైపు రావొద్దని ఐఆర్‌జీసీ సూచన
- భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరిక
- ఖతమ్-అల్ అన్బియా ప్రకటనను ధృవీకరించిన అధికారిక మీడియా
- స్విట్జర్లాండ్‌లో అమెరికా-ఇరాన్ మధ్య చర్చలకు సన్నాహాలు
- సాంకేతిక చర్చలు వాయిదా.. త్వరలోనే కొత్త భేటీ

**పశ్చిమాసియా వెలుతురు జూన్ 20:**

అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో పశ్చిమాసియా పరిణామాలు మరోసారి ఉత్కంఠ రేపుతున్నాయి. హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న భీకర దాడులను తీవ్రంగా ఖండించిన ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించారని ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే హర్మూజ్ జలసంధి మూసివేత నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.ఇది తమ ప్రతిస్పందనలో తొలి అడుగు మాత్రమేనని, దురాక్రమణ కొనసాగితే మరిన్ని చర్యలు తీసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. ఈ విషయాన్ని ఇరాన్ సంయుక్త సైనిక విభాగం ఖతమ్–అల్ అన్బియా ప్రకటించినట్లు ఆ దేశ అధికారిక మీడియా తెలిపింది.

ఇదిలా ఉండగా, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (IRGC) హర్మూజ్ జలసంధి వైపు నౌకలు రావొద్దని హెచ్చరించింది. ఒకవేళ వచ్చినట్లయితే వాటి భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఏదైనా ఒప్పందం అమలు దశలోకి వచ్చిన తర్వాతే పరిస్థితులపై స్పష్టత వస్తుందని పేర్కొంది.మరోవైపు, మధ్యంతర ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరిపేందుకు తమ ప్రతినిధి బృందం స్విట్జర్లాండ్‌కు వెళ్తోందని ఇరాన్ ప్రకటించింది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా త్వరలో స్విట్జర్లాండ్‌కు వెళ్లనున్నట్లు సమాచారం. సాంకేతిక అంశాలపై చర్చల కోసం ఇరు దేశాల ప్రతినిధులు ఇప్పటికే వెళ్లాల్సి ఉన్నప్పటికీ, ఆ సమావేశం గతంలో వాయిదా పడింది.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com